
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 05, జూన్ 2023 16 పేజీలు



## శాంతి కపోతాలుగా సమస్యాత్మక గ్రామాలు

ఆధునిక పరిజ్ఞానంతో శాంతి భద్రతల పరిరక్షణ

ఒక్క తెలంగాణలోనే ఫ్రెండ్లీ పోలీస్

పోలీస్ సురక్షా దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి

2లో...



# లక్ష్యం చేరని.. ఆయిల్ ఫాం

సరిపడా మొక్కలు లేక తగ్గిన సాగు విస్తరణ

సాగు పద్ధతులపై సలహాలిచ్చే సిబ్బంది కరువు

ఈ ఏడాది 9000 ఎకరాల్లో సాగు చేయాలని లక్ష్యం

తిరుమలగిరి/శాలిగౌరారం ప్రభాతవార్త : జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోలేని పరిస్థితి నెలకొంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది మార్చి నాటికి మొత్తం 8490 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొక్కల కొరత కారణంగా లక్ష్యాన్ని 3500 ఎకరాలకు కుదించింది. అయినప్పటికి 3264 ఎకరాలకు మాత్రమే మొక్కలను సరఫరా చేసింది. మరో 236 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగే చేపట్టలేదు. ఫలితంగా ఉద్యాన శాఖ టెండర్ దక్కించుకున్న కంపెనీ లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి.



2 లో..



2లో...

## తెలంగాణ శక్తులను ఏకం చేస్తాం

ఎన్నికలకు సమాయాత్తం కండి

ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం ఆవశ్యం

స్వార్థ ప్రయోజనాలకై టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్పు : ప్రొఫెసర్ కోదండరాం

నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన కోదండరాం

ప్రభాతవార్త, సూర్యాపేట

ఎన్నో ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. అందుకు అనుగుణంగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగడం లేదు. నియంతృత్వ ధోరణిలో పాలన జరుగుతుంది. నిరుద్యోగులు, కార్మికులు, కూలీలు, సామాన్య ప్రజానీకం సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు నెరవేరాలంటే



# సుర్రుమంటున్న.. సూరీడు

ప్రభాతవార్త-నల్లగొండ : భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈఏడాది వేసవిలో రికార్డు స్థాయిలో 46 సెంటీగ్రేడ్‌లు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పదిరోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు, మూడు సెంటిగ్రేడ్‌ల వ్యత్యాసంతో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణంలో కలిగిన మార్పులతో ఒక రోజు వాతావరణం చల్లబడినా మళ్లీ రెండు రోజుల నుంచి ఎండలు దంచి కొడుతున్నాయి. సూరీడు తన ప్రతాపాన్ని ప్రదర్శిస్తుండటి ఉదయం పదిగంటల నుంచే ప్రధాన వీధుల్లో జనసంచారం తగ్గుతోంది. 12గంటల వరకు జనసంచారం లేక వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఆదివారం సాయంత్రం 5గంటల వరకు కూడా ఎండ వేడి తగ్గలేదు.

2లో...



8లో...

## పేరుకు పెద్ద దేవస్థానం.. కానీ ఆర్టీసి బస్సుకు దిక్కులేదు..

- బస్‌సౌకర్యం లేకపోవడంతో భక్తుల ఇక్కట్లు
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మట్టపల్లికి 7 బస్సులు, నేడు ఒక్క బస్‌లేదు
- ఆటోవాళ్లదే రాజ్యం, ప్రయాణీకుల జేబుకు చిల్లు



16లో...

## తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్‌శాఖలో మార్పులు గమనించాలి

కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్పి అపూర్వరావు

# లక్ష్యం చేరని ఆయిల్ ఫామ్

**తిరుమలగిరి/శాలిగౌరారం 04 ప్రభాతవార్త**

దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని ప్రభుత్వం ఆఫీసర్లు చెబుతున్న రైతులు మాత్రం అంతగా ఆసక్తి చూపడం లేదు. మొక్కలకు సబ్సిడీ ఇస్తున్నప్పటికి బోరు, విద్యుత్, ఇతర అవసరాలకు భారీగా ఖర్చు పెట్టాల్సి వస్తుండడానికి తోడు పంట కోసం నాలుగేళ్ల పాటు ఎదురుచూడాల్సి రావడంతో రైతులు అంతగా ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాన్ని చేరుకోలేని పరిస్థితి నెలకొంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది మార్చి నాటికి మొత్తం 8490 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొక్కల కొరత కారణంగా లక్ష్యాన్ని 3500 ఎకరాలకు కుదించింది. అయినప్పటికి 3264 ఎకరాలకు మాత్రమే మొక్కలను సరఫరా చేసింది. మరో 236 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగే చేపట్టలేదు. ఫలితంగా ఉద్యాన శాఖ టెండర్ దక్కించుకున్న కంపెనీ లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి. పైగా మొక్కల సరఫరా, సస్య రక్షణ, దిగుబడి, మార్కెటింగ్‌కు సంబంధించిన అన్ని వ్యవహారాలను టెండర్ దక్కించుకున్న కంపెనీ చూసుకోవాల్సి ఉన్నా ఆ పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదు. అయితే ఆయిల్ ఫామ్ సాగు నీటి, విద్యుత్ వినియోగం, కూలీల ఖర్చు తక్కువగా ఉండడంతో పాటు మార్కెటింగ్ సమస్య లేనప్పటికి సరైన సూచనలు చేసేవారు లేక రైతులు కూడా ఈ తోటలపై మక్కువ చూపడం లేదు. టెండర్ దక్కించుకున్న నర్సరీలో ఏడాది పాటు పెరిగిన ఆయిల్ ఫామ్ మొక్కలను లేదా మొక్కకు 12 మట్టలు ఏర్పడిన తర్వాతనే రైతులకు అందించాలి. నాటిన రైతులకు సాగు పద్ధతులు వాటికొచ్చే మొగి పురుగు నివారణ, ఆకుపచ్చ తెగులు, గెల ఏర్పడిన తర్వాత దిగుబడి, రాలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి యజమాన్య పద్ధతులపై రైతులకు సలహాలు ఇవ్వాల్సి ఉంది. మొక్కలు ఇచ్చిన కంపెనీ దిగుబడి పూర్తయ్యే 25 ఏళ్ల వరకు బాధ్యతలు తీసుకోవాల్సి ఉంది. అందుకోసం రైతుల నుంచి ఒప్పందం చేసుకుంటుంది. కాని కంపెనీ కేవలం మొక్కలు ఇచ్చి చేతులు దులుపుకుంటుంది. దీంతో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టిన రైతులు సాగులో సరైన మెలకువలు తెలియక మొక్కలను తొలగిస్తున్నారు. వ్యవసాయ శాఖలో ఐదు వేల ఎకరాలకు ఒక ఏఈఓ, మండలస్థాయిలో ఏఓ ఉండగా ఉద్యాన శాఖలో నియోజకవర్గానికి ఒక అధికారి ఉన్నారు. కంపెనీలో జిల్లాకు ఒక్కరిద్దరు మినహా క్షేత్రస్థాయిలో సిబ్బంది లేదు. వారు కూడా సంబంధిత కోర్సులు చదివిన వారు కాకుండా సాధారణ డిగ్రీ చదివిన వారే కావడంతో వారు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు సరైన అవగాహన కల్పించలేని పరిస్థితి నెలకొంది. రైతులు ఫోన్ చేసి తోటలను పరిశీలించి వెళ్లాలని విన్నవిస్తున్న కంపెనీ వారు స్పందించడం లేదని సంబంధిత అధికారులు కూడా పట్టించుకోవడం లేదని రైతులు చెబుతున్నారు. దీంతో చాలా మంది రైతులు మొక్కలు నాటిన ఏడాది లోపు దిగుబడి వచ్చే సమయంలో మొక్కలు తొలగిస్తున్నారు. ఉద్యాన శాఖ లెక్కల ప్రకారం జిల్లాల్లో 1022 మంది రైతులు 4946 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఉద్యాన శాఖ వద్ద మొక్కలు నాటిన రైతుల వివరాలు ఉన్నాయి కాని మొక్కలు తొలగించిన రైతుల వివరాలు లేకపోవడం గమనార్హం.

# శాంతి కపోతాలుగా సమస్యాత్మక గ్రామాలు

**ప్రభాతవార్త, సూర్యాపేట**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం పోలీస్ సుర క్షా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో సుమారు 10 వేల మందికి పైగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ ర్యాలీని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎస్వీ డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమై బిఎన్ఆర్ సెంటర్ మీదుగా మార్కెట్ వరకు కొనసాగింది. పండుగ వాతావరణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు కక్షలు, కార్పణ్యాలకు నిలయమైన సమస్యాత్మక గ్రామాలు నేడు శాంతి కపోతాలుగా మారాయని స్పష్టం చేశారు. శాంతి భద్రతలను పూర్తి స్థాయిలో అదుపులో చేయడంలో తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ విజయవంతమైందన్నారు. పోలీస్ శాఖాపరంగా సాధించిన విజయాలను ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎక్కడా విఘాతం కలగకుండా చర్యలు తీసుకున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో సైతం ప్రశాంతత నెలకొందన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు కమాండ్ కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్ దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉండడం కారణంగా పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి 50 వేల పరిశ్రమలను నెలకొల్పారన్నారు. షీ టీమ్స్‌తో మహిళలకు రక్షణ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా చూస్తే ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఫ్రెండ్లీ పోలీస్ అమలు జరుగుతుందన్నారు. పోలీసులు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. షీ టీమ్స్‌ను ఏర్పాటు చేసిన తరువాత మహిళలకు పూర్తి స్థాయి రక్షణ కలిగిందన్నారు. పోలీస్ శాఖ అద్భుత విజయాలను సాధించిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలను అమలు చేస్తున్నందున తెలంగాణ పోలీస్ విజయాలను నమోదు చేస్తున్నాయన్నారు.

రోజు రోజుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరిస్తూ నేరాల సంఖ్యను తగ్గించేందుకు గాను అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో పోలీసులు నిర్వహిస్తున్న పాత్ర ఎనలేనిదన్నారు. పోలీస్ సురక్షా దినోత్సవాన్ని విజయవంతం చేయడం పట్ల జిల్లా పోలీస్ అధికారులను మంత్రి అభినందించారు.

సూర్యాపేట డిఎస్పీ పి. నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, బొల్లం మల్లయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, డిఆర్‌డివో పిడి కిరణ్‌కుమార్, డిడబ్ల్యు జ్యోతి పద్మ, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి, తహసీల్దార్ వెంకన్న, డిఎస్పీలు వెంకటేశ్వరరెడ్డి, రవి, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# తెలంగాణ శక్తులను ఏకం చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**



ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం ఆవశ్యమని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్టీ 3వ ప్లీనరీకి వచ్చిన సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టిఆర్ఎస్ పేరుతో ఉద్యమాలను చేపట్టి ప్రజలు, మేధావులను, విద్యావంతులను జాగృతం చేసి తెలంగాణ సాధించుకుంటే స్వార్ధ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల నిమత్తం బిఆర్ఎస్‌గా మార్చి తెలంగాణ ప్రజల ఆశలు, ఆశయాలను నీరుగార్చారన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రజలు, మేధావులు, విద్యావంతులు ఆలోచన చేయాలన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణ నేడు అప్పుల రాష్ట్రంగా తయారైందన్నారు. రానున్న రోజుల్లో మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోవడం ఖాయమని కోదండరాం స్పష్టం చేశారు. వైద్యం, విద్య, సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు, ఈదురుగాలులు, వడగళ్లకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోగా నేటికీ నష్టపరిహారం అందించడం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. విత్తనాలు, వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సిడీలు ఎత్తివేసి రైతులపై ప్రభుత్వం భారం మోపిందన్నారు. ఏక కాలంలో రుణమాఫీ చేయలేదన్నారు. రుణమాఫీకై ఎదురుచూసి చివరకు రైతులు తీసుకున్న రుణాలు వడ్డీతో సహా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యాసంగిలో రైతులు దోపిడికి గురయ్యారన్నారు. ఒక వైపు అకాల వర్షాలకు ధాన్యం తడిచి మరో వైపు నాలుగు నుండి ఐదు కెజిల తరుగు తీయడంతో నష్టపోయారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో అకాల వర్షాలకు జరగాల్సిందంతా జరిగిపోయిందన్నారు. పోడు రైతులకు పట్టాలు ఇవ్వలేదన్నారు. గ్రామపంచాయితీ వ్యవస్థకు తూట్లు పొడిచిన ఘనత ప్రభుత్వానికే దక్కిందని ధ్వజమెత్తారు. గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్‌లు అప్పులపాలయ్యారన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలకు సాధనకు తెలంగాణ శక్తులను ఏకం చేస్తామన్నారు. నియంత పాలనకు చరమగీతం పాడేందుకు తెలంగాణ జన సమితి పార్టీ శ్రేణులంతా సమాయత్తం కావాలని జరగబోయే ఎన్నికల్లో పార్టీ ఆధిక్యతను నిలపాలన్నారు. ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తులు పెట్టుకుంటామో నేటికీ నిర్ణయించుకోలేదని, సందర్భాన్ని బట్టి రాజకీయ సమీకరణలకు అనుగుణంగా పొత్తుల విషయమై స్పష్టత ఇస్తామన్నారు. ఏది ఏమైనప్పటికీ ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగేందుకు తెలంగాణ శక్తులను ఏకం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల నిర వ్వహణపై కోదండరాం విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఏమి ప్రగతి సాధించారని ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నేటికీ నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదన్నారు. పేపర్ల లీకేజితో నిరుద్యోగులు నష్టపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రభుత్వ వైఫల్యాలను ఇప్పటి నుండే ప్రజలకు తెలియపరచి ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# సుర్రుమంటున్న సూరీడు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉష్ణోగ్రతలు 46డిగ్రీలకు చేరుకున్నాయి. వేసవిలో గ్రీష్మతాపం నుండి ప్రజలను ఆదుకునేందుకు ప్రకృతి అందించిన అద్భుత వరాలల్లో పుచ్చకాయ ఒకటి..వేసవి కాలంలో పండ్లలో రారాజు మామిడి అయినప్పటికీ వేసవి తాపాన్ని తీర్చేందుకు, చల్లదనాన్ని అందించి,అలరించి తియ్యటి రుచిని అందించే పుచ్చకాయలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది.వేసవి ఆరంభంలోనే మార్కెట్‌లోకి వచ్చి వేసవి పోయాక కూడా అందుబాటులో ఉండే పుచ్చకాయలు ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనాన్ని అందిస్తాయి.పుచ్చకాయ బరువులో తొంబై శాతం నిరే ఉంటుంది.ఇంత అదికంగా నీరున్న కాయ ఇదొక్కటే.పైన పచ్చగా ఉండే ఈ కాయలు లోపల ఎర్రటిరంగులో ఉండి నోరూరిస్తాయి.మార్చి మాసం మొదలు కాగానే మార్కెట్‌లోకి పెద్దఎత్తున వచ్చే పుచ్చకాయలు సిట్రేలస్-హల్గారిస్ కుటుంబానికి చెందినవి,పుచ్చకాయలను తర్బూజా, కలిన్‌గాడ్, వాటర్‌మిలన్ అనే వివిధ రకాల పేర్లతో పిలుస్తారు.పుచ్చకాయ ఎప్పుడు పుట్టిందో ఖచ్చితంగా తెలియకున్నా ఐదు వేల సంవత్సరాల క్రితమే పుచ్చకాయను పండించినట్లు ఆధారాలు ఉన్నాయని చిత్రకారులు తెలుపుతున్నారు.ఈ కాయ పైనున్న తోక్క లోపల ఉన్న విత్తనాలు తప్పించి అంతా తినదగినదే.పుచ్చకాయ రంగూ, రుచి తెగనచ్చిన ప్రజలు ఈ కాయలకు ఫలమాధుర్యపు రారాజుగా పట్టం కడుతున్నారు.

### ఎన్నెన్నో రకాలు....

పుచ్చకాయలు ఎన్నొన్నో రకాలు ఉన్నాయి.ఒక్కో పండుది ఒక్కో ప్రత్యేకత కలిగి ఉంటుంది.వీటిలో ముఖ్యమైనవి సుగర్‌బేబి,పూసాబేదానా, ఆర్కాజ్యోతి, ఆర్కామానిక్, మధు, మిలన్, మోహిని, దుర్గాపూర్ మీఠా, దుర్గాపూర్ కేసరి, అసాహి ఎంతో శ్రేష్ఠమైనవి.అన్ని మార్కెట్ యార్డులలోనే కాకుండా జాతీయ రహదారులపై గూడారాలు వేసుకుని మరీ వేసవి తాపాన్ని తగ్గించే పండ్ల మండుటెండలో విక్రయిస్తున్నారు.

### ఎండవేడికి ఉపశమనం....

ఎండ వేడికి పుచ్చకాయలు ముచి ఉపశమనాన్ని కలిగిస్తాయి.వేసవిలో దాహార్తిని తీర్చడంలో పుచ్చకాయలు ఎందో దోహద పడతాయి. పుచ్చకాయలు తింటే నీరు నీరు తాగిన విధంగా శక్తి జనిస్తుంది.శరీర చల్లదనానికి ఇవి చాలా మేలు చేస్తాయి.ఎసిడిటీతో బాధ పడేవారు, రక్త పోటు ఉన్న వారు, మూత్రనిండాలకు సంబంధించి వ్యాధిగ్రస్తులకు పుచ్చకాయలు ఎంతో మేలు చేస్తాయి.వీటిలో అధిక శాతం నీరే ఉండడంవల్ల ఇవి వేసవి కాలంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.

### వంద గ్రాముల పుచ్చకాయలో.....

నీరు 95.8 గ్రాములు, ప్రొటీన్ 0.2 గ్రా, కొవ్వు పదార్థాలు 0.2 గ్రా, పిండి పదార్థాలు 0.2 గ్రా, కాల్షియం 0.2 గ్రా, ఫాస్ఫరస్ 12 మిల్లి గ్రాములు, ఇనుము 7.9 మిల్లి గ్రాములు, సోడియం 27.3 మిల్లి గ్రాములు,పొటాషియం 160 మిల్లి గ్రాములు.వంద గ్రాముల పుచ్చకాయ తింటే 16 కిలో కాలరీల శక్తి లభిస్తుంది.

# నాలుగోసారి అధ్యక్షుడిగా కోదండరాం

**ప్రభాతవార్త, సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి తెలంగాణ జన సమితి 3వ ప్లీనరీలో నాలుగోసారి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రొఫెసర్ కోదండరాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి హాజరైన ప్రతినిధులు ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా చేశారు. 2018, ఏప్రిల్ 29న తెలంగాణ జనసమితి ఆవిర్భవించింది. వరుసగా నాలుగు పర్యాయాలు ఆయనే అధ్యక్షుడిగా కొనసాగుతూ వస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఉద్యమిస్తామని కోదండరాం అన్నారు. తనపై నమ్మకం, విశ్వాసంతో నాలుగోసారి అధ్యక్ష భాద్యతలు అప్పగించిన పార్టీ శ్రేణులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్లీనరీలో 20 అంశాలను తీర్మానించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తీర్మానాలను ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. నిరుద్యోగ సమస్యపై పోరు సాగించాలని కార్మికులకు కనీస వేతనాల జీవో జారీ చేయాలని మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని విద్య వైద్యం ఉచితంగా అందించాలని ధరణి భూరికార్డుల ప్రక్షాళన చేయించాలని, సింగరేణి ప్రైవేటీకరణను నిలిపివేయాలని, అటవీ హక్కుల చట్టం పెసా చట్టం అమలు చేయాలని, పోడు రైతులకు భూమిపై హక్కులు కల్పిం చాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరి ంచాలని, ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపరిహారం ఇవ్వాలని, పంటల భీమా అమలు చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ట్రాఫిక్ చలానా రుసుములు తగ్గించాలని, గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని, కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా ను సాధించుకోవాలని, మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలని, ప్రభుత్వపు బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని, ఆర్టీసిని పరిరక్షించుకోవాలని, మద్యాన్ని నియంత్రించాలని బిసి సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలని, దళితుల సమస్యలను పరిష్కరించాలని తదితర అంశాలపై తీర్మానాలు చేశారు. రాజకీయ తీర్మానాలను కూడా ధర్మార్జున్ ప్రవేశపెట్టారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసి బిఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఘన సన్మానం

*మునగాల, జూన్ 4 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని గ్రామానికి చెందిన రైతులను ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భూమి, పంట, పశువులను మొక్కడం భారతీయ సంస్కృతి సంప్రదాయమని తనలోని సారాన్ని ధాన్యంగా మార్చి భూమాత మనకు అందిస్తుందని ఆ సారాన్ని ఆహారంగా మార్చేందుకు మనిషి చేసే పవిత్ర యజ్ఞమే వ్యవసాయం అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ప్రకృతి విపత్తులకు అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వాలు కేవలం ఆర్థిక సహాయాన్ని ప్రకటనలకు మాత్రమే పరిమితం చేయకుండా విపత్తు జరిగిన వెంటనే ఆర్థిక సహాయం అందించాలన్నారు. రైతులకు



నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించాలన్నారు. అదే విధంగా 55 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు నెలకు ఐదు వేల రూపాయలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ చిన్న వెంకన్న, మంద వెంకటేశ్వర్లు, బొమ్మ శ్రీనివాస్, వీరబోయిన వెంకన్న, మీసాల మైసయ్య, గ్రామస్తులు, మహిళా రైతు గద్దం గోవిందమ్మ, దేవాలయ మెంబర్ వేల్పుగొండ నాగయ్య, వీరబోయిన అక్కులు, మీసాల కోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ విజయోత్సవ వేడుకలు

*నడిగూడెం, జూన్ 4 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి విద్యుత్ విజయోత్సవ వేడుకలు నేడు కోదాడ పట్టణంలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు హుజూర్‌నగర్ ట్రాన్స్‌కో డీఈ ఎన్. వెంకటకృష్ణయ్య తెలిపారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని అనంతగిరి, చిలుకూరు, మోతె, మునగాల, నడిగూడెం, కోదాడ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, విద్యుత్ వినియోగదారులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

*నడిగూడెం, జూన్ 4 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కృష్ణసాగరపు రామారావు 4వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. నాయకులు ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కృష్ణసాగరపు వీరబాబు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోవింద్ మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలను సాధించాలన్నారు. ప్రజా ఉద్యమాల్లో రామారావు చురుకైన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసు, సురేష్, వెంకటేష్, రంగమ్మ, సౌభాగ్యం, రామానుజమ్మ, పద్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

*సూర్యాపేట టౌన్, జూన్ 4 ప్రభాతవార్త*



నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా అధికారులను జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రత్యేక అధికారులుగా నియమించినందున కలెక్టర్ కార్యాలయంలో అధికారులెవరూ అందుబాటులో ఉండరని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు జరిగే ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## ప్రశాంతంగా జెఇఇ అడ్వాన్స్డ్ ప్రవేశ పరీక్ష

*అనంతగిరి, జూన్ 4 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్డ్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి శివప్రసాద్ తెలిపారు. ఉదయం పూట నిర్వహించిన పరీక్షకు 192 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 188 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజరయ్యారు. అదే విధంగా మధ్యాహ్నం నిర్వహించిన 192 మంది హాజరు కావాల్సి ఉండగా 189 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరైనట్లు తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి

*జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త*



అర్వపల్లిలోని లక్ష్మి ఫంక్షన్‌హాల్లో రాయవరపు గోపి చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన రామలింగయ్య, పులిచెర్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న కిట్స్ కళాశాల విద్యార్థినిలు

*కోదాడ టౌన్, జూన్ 4 ప్రభాతవార్త*



స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సురక్షా దినోత్సవ ర్యాలీలో పాల్గొన్నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలను మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నర్సింహారావు, సంపత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కోదాడ రూరల్, జూన్ 4 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గణపవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు దాదాపు 26 సంవత్సరాల తరువాత కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు వివిధ హోదాల్లో పనిచేస్తున్నటువంటి అలనాటి విద్యార్థులో ఎంతో ఆప్యాయంగా పలుకరించుకున్నారు. సుమారు 26 ఏళ్ల తరువాత స్నేహితులంతా ఒకే చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా, ఇలాంటి సమ్మేళనాల ద్వారా విద్యార్థి దశలో దూరమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటి తమ గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాదరావు, లక్ష్మీనారాయణ, పూర్వ విద్యార్థులు మౌలానా, భూపతిరెడ్డి, నాగిరెడ్డి, సాగర్‌రెడ్డి, ప్రశాంతి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

*నడిగూడెం, జూన్ 4 ప్రభాతవార్త*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక కూలీల సమస్యలను పరిష్కరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ఈ నెల 5న సమస్యల పరిష్కారానికై కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సంవత్సరానికి పని దినాలు 100 నుండి 200లకు పెంచాలని, రోజు వారీ వేతనం రూ. 600 చెల్లించాలని ఆయన కోరారు. పనుల వద్ద సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. సమస్యల సాధనకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

*సూర్యాపేట టౌన్, జూన్ 4 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి పాత మార్కెట్ వరకు సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మండు టెండలో సైతం ఈ ర్యాలీలో పాల్గొన్న వారికి ఉపశమనం కొరకు సుమన్ యువసేన ఆధ్వర్యంలో మజ్జిగ, చల్లటి మంచి నీరు పంపిణీ చేశారు. సుమారు 3 వేల మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమన్ యువసేన జిల్లా అధ్యక్షుడు గుండా వెంకన్న మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా సుమన్ యువసేన ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తా వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చుటకు మజ్జిగ, మంచి నీరు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సురక్షా దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గాంధీ చౌరస్తా వద్ద మంచి నీరు, మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు గోపారపు రాజు, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, పబ్బా ప్రకాష్, చందా రాజశేఖర్, యాట సతీష్, కర్నాటి రంగయ్య, మొరిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బస్‌పాస్ మేళా

*కోదాడ రూరల్, జూన్ 4 ప్రభాతవార్త*

ఈ నెల 6వ తేదీ నుండి కోదాడ, మేళ్లచెరువు మండలాల పరిధిలోని గ్రామాల్లో కోదాడ ఆర్‌టిసి డిపో వారి ఆధ్వర్యంలో దివ్యాంగుల బస్‌పాస్ మేళా నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. 6వ తేదీన గుడిబండ, 7న అల్వాలపురం, తమ్మర, 8న కాపుగల్లు, 9న గణపవరం, 10, 11 తేదీలలో కందిబండ గ్రామంలో, 12న హేమ్లాతండా, 13న మేళ్లచెరువు గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామపంచాయితీ కార్యాలయంలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హతలు గల దివ్యాంగులు సదరం డాక్టర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫోటో, గుర్తింపు కార్డు కొరకు రూ. 50 నగదు తమ వెంట తెచ్చుకోవాలన్నారు.

## 8న కల్నల్ సంతోష్‌బాబు విగ్రహావిష్కరణ

*కోదాడ రూరల్, జూన్ 4 ప్రభాతవార్త*

ఈ నెల 8వ తేదీన వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహావీరచక్ర కల్నల్ బిక్కుమళ్ల సంతోష్‌బాబు విగ్రహావిష్కరణకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్, ప్రోగ్రాం జగిని ప్రసాద్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నాగబండి రామ్మూర్తి నగర్, విష్ణురామ్ సినిమా థియేటర్ ఎదురుగా ప్రధాన రహదారిపై వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మేజర్ జనరల్ రంజిత్ సింగ్ మార్నల్ చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సంతోష్‌బాబు విగ్రహం వద్ద నివాళులు అర్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*



ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతతో కలుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.ఆదివారం మండలంలోని చిన్న నారాయణ పుర ం గ్రామంలో హనుమాన్ గుడి ధ్వజస్థంభం స్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామ సమీపంలోని ముద్ద రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని వాటి పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఆయన అన్నారు.ఆయన వెంట మాజి వైస్ ఎంపిపి విష్ణు, మేరెడ్డి రుద్రా రెడ్డి, సిగ భిక్షం, మెరుగు సత్తయ్య, గోగు సైదులు, రామలింగయ్య, శిగ రాజశేఖర్, శిగ శంకర్, సాయి, శ్రీపతి గణేష్ స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మాసకళ్యాణం

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా స్వామి వారి మహామండపంలో స్వామి అమ్మవార్ల మాసకళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అర్చకులు స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ లోకకళ్యాణార్థం రామలింగస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తారని వివరించి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగకు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్వీ మండల ఉపాధ్యక్షుడు శిగ శ్రీకాంత్ నూతన గృహప్రవేశానికి హాజరయి వారికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల యువజన నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగకు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం గ్రామంలో శిగ యాదయ్య నూతన గృహ ప్రవేశానికి హాజరయి వారికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాయల చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కొత్త నర్సింహ్మా యాదవ్, వెంకట్, భరత్,మహేశ్, నరేశ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేదోక్తంగా సుదర్శన హోమం, మాసకళ్యాణం

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*



మండలంలోని గోపలాయిపల్లిలో వెలసిన హరిహర క్షేత్రం శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామి వారి మాసకళ్యాణోత్సవం మరియు సుదర్శన హోమం కార్యక్రమాలను దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరిదేవి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు.కార్యక్రమాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు.కళ్యాణోత్సవం, సుదర్శన హక్షమాలలో మేనేజర్ అంబటి నాగిరెడ్డి, దంపతులు దేవేందర్ సుజాత, రాధారపు దేవయ్య ఇందిర, గోపాల్ రెడ్డి సునీత, శ్రీనివాసాచారి గాయత్రి భార్గవి,నరేష్ మమత, మురళి అనురాధ, శ్రీనివాస్ రెడ్డి మహతి, గోపీనాథ్ కిరణ్ శ్రీదేవి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాద వినియోగం ఏర్పాటు చేశారు.

## పూర్వవిద్యార్థుల దాతృత్వం

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*



పదవ తరగతిలో కలిసి చదువుకున్న తమ తోటి మిత్రుడు ఇటీవలి రోడ్డు ప్రమాదంలో తవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న స్నేహితులు స్పందించి వారి కుటంబానికి అండగా నిలిచారు.వివరాలలోకి వెళ్ళగా 2004 – 2005 సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితుడు కొండపాకగూడెం గ్రామానికి చెందిన గుండెబాయిన రామలింగయ్య ఇటీవలి రోడ్డ ప్రమాదంలో తవ్రంగా గాయపడడంతో విషయం తెలుసుకున్న మిత్రులు మరియు వారి గురువుల అందరూ స్పందించి విరాళాలు సేకరించి రూ.74,000 ఆదివారం ఆయనకు అందజేశారు, అదే విధంగా రోడుప్పై వాహనాలు నడిపే సమయంలో ఖచ్చితంగా హెల్మెట్ ధరించి నడపాలని దానివలన ప్రమాదంలో గాయాల తీవ్రత తగ్గండంతో పాటు ప్రాణాలకు కూడా రక్షణగా ఉంటుందని వివరించి హెల్మెట్ కూడా అందజేశారు.తమ తోటి స్నేహితులు, ఉపాధ్యాయుల దాతృత్వంతో రామలింగయ్య భావోద్వేగానికి గురై అశ్రునయాలతో అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వారి ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, చౌడంపల్లి గ్రామ సర్పంచ్ దుబ్బ మధు, శ్రవణ్, నగేశ్, నవీన్, సతీష్, నరేశ్, రామకృష్ణ, మధు, ఐలయ్య, సైదులు, అమరేందర్ రెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*



బ్రతుకు తెరువు కోసం ఊరు కాని ఊరిలో 20 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తి చెరువులో పడి అనంతలోకాలకు చేరిన వైనం శనివారం వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకరాం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం కల్లకుంట గ్రామానికి చెందిన రాగాల చంద్రయ్య 20 సంవత్సరాల క్రితం బ్రతుకు తెరువు నిమిత్తం మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి వచ్చి ఇక్కడే వ్యవసాయ భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.శుక్రవారం చేపలు పట్టడానికి చెరువులోకి దిగి బురదలో ఇరుక్కుపోయి మరణించినట్లు తెలిపారు.శనివారం ఉదయం నీటిపై మృతదేహం తేలుతుండడంతో మృతుని అన్న రాగాల బ్రహ్మయ్య పోలీసులకు సమాచారం అందజేశారని ఆయన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడ్, జూన్ 4, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల పాల్వాయి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి వీరయ్య ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. అట్టి విషయం తెలుసు కొని వారి ఇంటికి వెళ్ళి మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు పరామర్శించి అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని అన్ని విధా లుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ రంగరాజు వెంకటేశ్వర్లు, మాచిన కొండల్‌రెడ్డి, బొడ్డుపల్లి శ్రీ రాములు, గిరి, శ్రీను, బొడ్డుపల్లి తిరుపతయ్య, నడ్డి యాదగిరి, బొడ్డుపల్లి శంకరయ్య, జి. శ్రీనివాస్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డి మృతి తీరని లోటు

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*

సీనియర్ నాయకులు దేవర అంమజిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యలు అన్నారు.శనివారం మండలంలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దేవర అంజిరెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందగా వారు ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి తమ సంతాపాన్ని తెలిపారు.వారి కుటంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.వారి వెంట లింగోటం సర్పంచ్ నూకల శంకర్,యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆదిమల్ల కిషన్ రెడ్డి, లింగయ్య, యాదయ్య, సైదులు, లింగస్వామి, మహేశ్, శ్రీశైలం, మారయ్య, లక్ష్మీనర్సు, శ్రవణ్, యాదయ్య, శ్రవణ్ కుమార్, సమ్మద్, వెంకన్న, ఆదిమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## లింగయ్య కుటుంబానికి అండగా ఉంటా - వెంకన్న

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ టీఆర్ఎస్ నాయకులు చిక్కుల్ల లింగయ్య ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిగా ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు చెర్వుగట్టు ఆలయ మాజి చైర్మన్ టీఆర్ఎస్ నాయకులు నల్ల వెంకన్న.శనివారం లింగయ్య దశదిన కర్మకు ఆయన హాజరై అతని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అరి ్పంచారు.వారి కుటుంబ సభ్యులకు తమ వంతు సహకారంగా రూ.20,000/- ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో కల్లూరి శివకుమార్, నల్లా అనిల్ కుమార్ , బరిగల నాగరాజు, చిక్కుల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### మాజీ ఎంపిపి దంపతులకు ఘనసన్మానం

*కట్టంగూర్, జూన్ 4 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని సాందీపని ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులు 2003-2004 బ్యాచ్‌కు చెందిన వారు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనం జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలు, మెమొంటలోలతో ఘనంగా సన్మానించి గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ 20 సంవత్సరాల పదో తరగతి బ్యాచ్ మళ్ళీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తమ గురువులైన మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాందీపని పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ దంపతులు, పోగుల రాములుగౌడ్, కానుగు లింగయ్య, పటేల్ నర్సిరెడ్డి, ఎస్.శాలి, ప్రకాష్, నాగోజు శ్రీధర్, నాగిరెడ్డి, లక్ష్మి, కళావతి, పద్మ పాల్గొనగా పూర్వ విద్యార్థులు రెడ్డిపల్లి శంకర్, ముత్యాల లింగయ్య, ఐతగోని గౌతమ్, దండెంపల్లి వెంకన్న, మాదగోని సతీష్, చౌగోని సతీష్, శ్రీపాద పవన్, దయాకర్, గుండు నాగరాజు, ఆకుల వెంకన్న, బెల్లి నాగరాజు, రమేష్, ఇల్లెందుల వాసవి, బి.స్వప్న, సుంకరబోయిన కవిత, మంజుల, అనూష పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం

### భారీగా హాజరైన రైతులు, ప్రజాప్రతినిధులు

*డిండి, జూన్ 4 ప్రభాతవార్త*





డిండి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రైతు వేదిక వద్ద రైతులతో కలిసి ఎడ్లబండ్లపై ర్యాలీ నిర్వహించి ఆత్మీయ సమ్మేళానాన్ని నిర్వహించారు. రైతులతో కలిసి ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి మాధవరం సునీతా జనార్ధన్‌రావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న, డిండి ఎంపిటిసి బుసిపాక వెంకటయ్య, ఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్లయ్య, డైరెక్టర్లు శ్రీను, రాజేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ జహంగీర్, బలుముల తిరుపతయ్య, తండు చంద్రయ్యగౌడ్, తండు శ్రీనుగౌడ్, మండల తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ గోపరాజు, ఏవో హేమలత, ఏ ఈఓ పరమేశ్వరి, సూపరిండెంట్ డానియల్, సీఈవో బాలెడ్డి, అంగన్వాడి సిబ్బంది లావణ్య, చంద్రకళ, ఏఎన్ఎం రుక్సానా, ఆశా సరిత రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి సోమవారం రోజు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా నేడు ఈనెల 5న జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్‌క్రిష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున నేడు జూన్-5న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో తెలిపారు.

## బొడ్రాయి పండుగలో దూదిమెట్ల దంపతులు

*నకిరేకల్, జూన్ 4 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర గొర్రెల,మేకల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ దూదిమెట్ల రాజేశ్వరి బాలరాజు యాదవ్ గారి స్వగ్రామం పాలెంలో కుటుంబ సమేతంగా గ్రామంలో నెలకొల్పుతున్న బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ప్రజలతో కలిసి ఆప్యాయంగా మాట్లాడుతూ, గ్రామ దేవతకు ప్రతినిధిగా భావిస్తూ, గ్రామానికి గజ స్థంభం లాగా కొలిచే బొడ్రాయి కార్యక్రమం గ్రామంలోని యావత్తు సబ్బండ వర్గాల ప్రజలు కుల, వర్గ భేదాభిప్రాయాలు లేకుండా, మనమంతా కలిసి కన్నుల పండుగగా జరుపుకోవడం సంతోషంగా ఉందని కొనియాడారు. ప్రజలంతా కులమతాల కతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎదిగిన విద్యార్థిని నేత తమ గ్రామంలో జరిగే పండుగకు హాజరు కావడంతో యువత సంతోషంతో సంబరాలు జరుపుకున్నారు.

## నేడు రామన్నపేటలో విద్యుత్ విజయోత్సవం

*కట్టంగూర్, జూన్ 4 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 5వ తేదీన నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట మండలకేంద్రంలో విద్యుత్ విజయోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు మండల విద్యుత్‌శాఖ ఎఇ నోముల సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులు, విద్యుత్‌శాఖ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా సురేష్ విజ్ఞప్తి చేశారు.

## కొండమడుగు కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

*బీబీనగర్, జూన్ 4 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ కాంగ్రెస్ కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షు నిగా పంజాల ఆంజనేయులుగౌడ్, ఉపాధ్యక్షులుగా మంద పెంటయ్య, చంద్రగాని రామకృష్ణ, ఎరుపుల ప్రేమ్‌రాజ్, బొబ్బిళి సాయి, కౌడి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎండి.అప్రోజ్, సంయుక్త కార్యదర్శిగా పల్లె జంగారెడ్డి, కోశాధికారిగా శేషు హనుమంతరావు, ఆర్గనైజింగ్ కార్యదరి ్శగా గోపి లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తోట మహేష్, ఉపాధ్యక్షునిగి గంజి సాయి, ప్రధాన కార్యదర్శిగా చిన్నగల్ల బాబు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా దేశం విజయ్, కోశాధికారిగా శివగళ్ల ధనరాజ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా కడప పవన్‌లు ఎన్నికయ్యారు.

## మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 4 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రావు, బిఆర్. అంబేద్కర్ విగ్రహాలను ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి, మాజీ జెడ్పీటిసి బొళ్ల శివశంకర్, బిసి సంక్షేమ సంఘం నాయకులు తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనము

*బీబీనగర్, జూన్ 4 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 పదవ తరగతి పూర్వ విద్యార్థుల 18వ వార్షిక సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో పాఠశాలలో పనిచేసిన మధురానుభూతులను గుర్త చేసుకున్నారు. ఈ కార్యరకమంలో పూర్వ ఉపాధ్యాయులు వీరేశం, సత్యనారాయణ, రామయ్య, సుధాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నరేందర్, శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహేందర్, శ్రీనివాస్, అభిలాష్, రవి, భాను ప్రకాష్, మహిపాల్‌రెడ్డి, పూర్ణిమ, ప్రేమలత, గీత, వీరబాబు, శంకర్, రాజశేఖర్, పెంటేష్, సురేష్, వెంకటేశం తదితరులున్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలి

*చౌటుప్పల్, జూన్ 4 ప్రభాతవార్త*



నాణ్యతా ప్రమాణాలతో అబివృద్ధి పనులను చేపట్టాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక 13వ వార్డులో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆయన ఆదివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 13వ వార్డులోని ప్రధాన సమస్య అయిన డ్రైనేజి పనులు, రోడ్డు నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ సుల్తాన్ రాజు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కాలనీ వాసులు టి.నర్సింహా, వెంకటేశం, మహేష్, ఎవిఎన్.రావు, కానుగు నర్సింహా, మిర్యాల శ్రీహరి, దూడల అశోక్, కందగట్ల కిషన్, జంగయ్య, నాగరాజు, వేణు తదితరులున్నారు.

## బ్రాహ్మణ అర్చకసంఘ దిగ్గజం కొంకపాక వెంకటేశ్వరశర్మ మృతి

*మేళ్ళచెరువు జూన్ 4 ప్రభాతవార్త*



రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘ, అర్చక సంఘ దిగ్గజం, మేళ్ళచెరువు సాయిబాబా ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్,వెంకటేశ్వర గోశాల ఛైర్మన్, శ్రీస్వయంభు శంభులింగేశ్వర ఆలయ విశ్రాంత ప్రధాన అర్చకులు, మేళ్ళచెరువులో మాట్లాడే దేవుడిగా మంచి పేరున్న పురోహితులు కొంకపాక వెంకటేశ్వర శర ్మ (76) అనారోగ ్యంతో ఆదివారం మృతి చెందారు. రాష్ట ్ర, జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి, గ్రామస్థాయి అనేకమంది ప్రజాప్రతినిధులు, అధికారులు, బ్రాహ ్మణ అర ్చక సంఘాల పెద్దలు వెంకటేశ్వరశర్మ మృతి పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. సోమవారం ఉదయం నుండి భారీ స్థాయిలో వెంకటేశ్వరశర్మ అంతిమయాత్ర అంత్యక్రియలకుఏర్పాట్లు చేస్తున్నారు. మేళ్ళచెరువులో గల 6వేల కుటుంబాలలో మంచి పేరున్న మాట్లాడే దేవుడిగా ఉత్తమపేరున్న వెంకటేశ్వరశర్మ మృతి చెందటంతో గ్రామ ప్రజలంతా కంట నీరు పెడుతూ దుఃఖ సాగరంలో ఉన్నారు. స్థానిక ఆలయాల అభివృద్ధికి, భారీ స్థాయిలో సహాయ సహకారాలు అందించిన వెంకటేశ్వరశర్మ మృతి తీరనిలోటని ప్రతిఒక్కరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

*తిరుమలగిరి సాగర్, జూన్ 04, ప్రభాతవార్త:*

తిరుమలగిరి సాగర్ మండల నాయక్‌తండా, తిమ్మాయిపాలెం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ వారికి పార్టీ కండువలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ముడావత్ జవహర్‌లాల్, తిమ్మాయిపాలెం గ్రామం నుంచి మేరావత్ నాగతో పాటు పలువురు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అప్కాబ్ మాజీ యడవల్లి విజయేందర్‌రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్యయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, పాండునాయక్, మేరావత్, హతీరాం, రతన్‌పాడు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను, పగడాల పెద్దిరాజు, గుండాల రవి, పోశం శ్రీనివాస్‌గౌడ్, మల్లిఖార్జున్, రామరాజు, కృష్ణ, నరసింహ, ఖాసీం, సీతానాయక్, పాండు, రాజు, బాల నరసింహ, నాగరాజు తదితరులు ఉన్నారు.



## గౌడ్‌లంతా ఏకతాటిపై నడవాలి : తండు నరసింహ గౌడ్

*తిప్పర్తి, జూన్ 4, ప్రభాతవార్త:*



గౌడ కులస్తులంతా ఏకతాటిపై నడవాలని గౌడ సంఘం అధ్యక్షులు తండు నరసింహ గౌడ్ అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని ఆదివారం నూతన గౌడ సంఘం సొసైటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ కమిటీ అధ్యక్షునిగా ఉయ్యాల జానయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా జానయ్య గౌడ్, జనరల్ సెక్రటరీగా గుండు వెంకన్నగౌడ్, సెక్రటరీగా పోలగోని సాలయ్యగౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులంత ఏకతాటిపై నడిచి సమస్యలపై చర్చించి పరిష్కరించుకుంటు ముందుకు సాగాలని కోరారు. సమావేశంలో కమిటి సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. తిప్పర్తి మండల కేంద్రంలోని గౌడ కులస్తులకు కమ్యూనిటీ హాల్‌తో పాటు శుభకార్యమైన అపకార్యమైన ఈ కమిటి ఒక నిధి ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేశారు. పార్టీలకతీతంగా గౌడ కులస్తులంతా ఒకే తాటిపై ఉండేందుకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు వెంకటయ్య, జానయ్యగౌడ్, బైరగోని రాజు, గుండు శ్రీను, గోలగోని శ్రీను, వెంకన్న, వడ్డేపల్లి రాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడుతున్న సిఎం కెసిఆర్

- తెలంగాణోద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర కీలకమైంది

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



రక్తాన్ని చెమటగా మార్చి తమ జీవితాలను ఫణంగా పెట్టి దేశానికి వెలుగు అందిస్తున్న సింగరేణి కార్మికులను సిఎం కెసిఆర్ కడుపులో పెట్టుకొని కాపాడుతున్నారని పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు, రామగుండం దశాబ్ది ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఒసిపి 3 కృషి భవన్ వద్ద ఆయన గని కార్మికులతో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో సకల జనుల సమ్మెతో సింగరేణి కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుర్తింపు ఎన్నికల సమయంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు తీసుకుంటున్న నిర్ణయాలు సింగరేణి ఉనికి ప్రశ్నార్థకంగా మార్చేలా ఉందని అన్నారు. సింగరేణి బొంద పెట్టేందుకు మోడీ సర్కారు ఎన్నో కుట్రలను పన్నుతుందని అన్నారు. కార్మికుల హక్కుల రక్షణ, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం సింగరేణి కార్మికుల పక్షాన బిఆర్ఎస్, టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని అన్నారు. గతంలో జాతీయ సంఘాలు పోగొట్టిన ప్రధాన హక్కు వారసత్వ ఉద్యోగాలను టిబిజికెఎస్, తెలంగాణ ప్రభుత్వం కారుణ్య నియామకాల పేరిట తిరిగి తీసుకు రావడం జరిగిందని తెలిపారు. రామగుండంలో తాను ఎమ్మెల్యేగా గెలిచాక గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి చేసి చూపానని చెప్పారు. రానున్న రోజుల్లో రామగుండం ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, కార్పొరేటర్లు బదావత్ శంకర్ నాయక్, పొముకుంట్ల భాస్కర్, మాదాసు రామ్మూర్తి, దేవ వెంకటేష్, కొంగర రవీందర్, కొత్త సత్యనారాయణ రెడ్డి, ఇనుముల సత్యం, చల్ల రవీందర్ రెడ్డి, సయ్యద్ హమీద్, జక్కుల దామోదర్ రావు, మేడి సదానందం, ఎర్రవెల్లి గోపాల్ రావు, పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, జెవి రాజు, సారయ్య నాయక్, పులి రాకేష్, కుమార్ నాయక్, సంధ్యారెడ్డి, వంగ వీరాస్వామి, కొత్వాల రాజయ్య, చెలపల్లి సదయ్య, ఈదునూరి కిరణ్, తమ్మనేని కుమార్ తదితరులున్నారు.

## డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్నను సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు

*జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త*



డిసిసి అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన చెవిటి వెంకన్న యాదవ్‌ని జాజిరెడ్డిగూడెం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, ఎల్లంల కొమిరెల్లి, దాసరి రవిందర్, ఆకార శ్రీనివాస్, మామిడి నాగరాజు, నోముల నరేష్, అమీన్, రాంబాబు, యాదయ్య, మధు, ప్రవీణ్, రవి, నజీర్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కుల సంఘాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

### పలు సంఘాలకు నిధుల ప్రొసిడింగ్స్ అందజేత

*కోరుట్ల, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని కుల సంఘాల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని పలు కుల సంఘాల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రూ. కోటి రూపాయల నిధుల ప్రొసిడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘాల అభివృద్ధికై సీడీపీ నిధుల నుండి రూ.కోటి విలువ గల ప్రొసిడింగ్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి డిండి యువత చేయూత

*డిండి, జూన్ 4 ప్రభాతవార్త*



డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత భేదం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో ఈ 29మంది సభ్యులతో ఈ గ్రూప్‌ను ఏర్పాటుచేశారు. అందులో భాగంగా గుడి మల్లమ్మ మరణించటంతో రూ.10వేల ఆర్థిక సహాయాన్ని వారికి కుటుంబానికి అందజేశారు. ఈకార్య క్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్,ఎ.టి.కృష్ణ, ఏలకుర్తి రమేష్, జబ్బు శ్రీశైలం,నూకం వెంకటేష్,పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యూమ్, నూనె జనార్దన్, కొట్ర మధు,కొంపల్లి వేణుగోపాల్, పులిజాల రమేష్, పొట్టబత్తిని వెంకటేష్, దుబ్బ రవి, పొలం శ్రీను,గౌస్, గుర్రం శేఖర్, మునగపాటి శ్రీను, బల్మూరి సైదులు, సాక్షి, అవుట మల్లేష్, కాసుల ద్రోణ చారి, చింతపల్లి నరేష్, బికుమండ్ల రాజు, కటికర్ల లింగమయ్య, గోవర్దన్, నూకం అంజనేయులు, జులూరి మహేష్, అలీ పాల్గొన్నారు.

## బద్దం యాదమ్మ మృతికి ఎమ్మెల్యే చిరుమర్తి సంతాపం

*కట్టంగూర్, జూన్ 4 ప్రభాతవార్త*



మండలంలోని పరడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, వార్డుసభ్యులు బద్దం నర్సింహగౌడ్ మాతృమూర్తి బద్దం యాదమ్మ మృతి చెందడంతో నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈమేరకు ఆదివారం పరడను సందర్శించి యాదమ్మ మృతదేహంపై పువ్వుగుచ్చం ఉంచి ఎమ్మెల్యే నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించి వారిలో జడ్పీటిసి తరాల బలరామ్, స్థానిక సర్పంచ్ పుట్టా సృజనావెంకట్‌రెడ్డి, ఎంపిటిసి ఎడ్ల పురుషోత్తంరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కొండ యాదయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి మంగదుడ్ల వెంకన్న, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కోనేటి నర్సింహ, జిడిపెల్లి ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*తిరుమలగిరి/శాలిగౌరారం 04 ప్రభాతవార్త*



పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలం లో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన గిరగాని జయప్రకాష్(45) వృత్తి వ్యవసాయం పంట సాగు కోసం రూ.10 లక్షల వరకు అప్పు చేశాడు. తెచ్చిన అప్పు తీర్చలేనని మనోవేదనకు గురై రైతు శుక్రవారం రాత్రి తన ఇంటి పైకెక్కి ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. కుటుంబ సభ్యులు గ్రహించి సూర్యాపేటలోని ఒక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని యశోదకు తరలించాక చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని భార్య గిరగాని శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## గ్రామాభివృద్ధికి కృషి : రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి

**కథలాపూర్, ప్రభాతవార్త**

మండలంలోని అంబారిపేట్ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తాని మాజీ స్పీకర్, రాజ్యసభ సభ్యుడు కెఆర్. సురేష్‌రెడ్డి అన్నారు. అంబారి పేట్ గ్రామంలోని రామాలయం, గ్రామ పంచాయితీని సంద ర్శించగా గ్రామ సర్పంచ్ గోపు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామానికి చెందిన చీటి విద్యాసాగర్‌రావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రకాష్, వార్డు సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపల్లి గురుకులంలో అతిథి ఉపాధ్యాయుల నియామకాలు

### తాటిపల్లి గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ శ్రీనివాస్

**మల్యాల,ప్రభాతవార్త :**



మాల్యాల మండలం తాటిపల్లి లోని ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాల,కళాశాలలో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టులకు సంబం ధించిన పోస్టులకుగాను అతిథి ఉపాధ్యా యుల నియామకం చేపట్టేందుకు ధరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పతేపు శ్రీనివాస్ తెలిపారు.తెలుగు, హిందీ, గణితం,ఆంగ్లము,భౌతిక శాస్త్రం,రసాయన శాస్త్రం, వృక్ష శాస్త్రం,జంతు శాస్త్రం ఉపాధ్యాయపోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 6వ తేదిలోగా తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల విద్యాలయం తాటిపల్లిలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## కొండగట్టు ఆలయం వద్ద భక్తుడు మృతి

**మల్యాల,ప్రభాతవార్త :**

కొండగట్టు అంజన్న ఆలయం అవుట్ పోస్టు సమీపంలో చెప్పులు విడుచు స్థలం వద్ద కమలాపూర్ మండల కేంద్రంకు చెందిన అజ కిష్టయ్య(70) అనే భక్తుడు కుప్పకూలి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వెంటనే అతని బంధువులు అంబులెన్స్‌కు సమాచారం అందించగా అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు.సదరు భక్తుడు స్నానమాచరించి గుడిలోకి వెళ్లేందుకు నడుచుకుంటూ వస్తున్న క్రమంలో కుప్ప కూలిపోయినట్లు ఈ మేరకు మల్యాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పద్మశాలి సేవా సంఘు పట్టణ అధ్యక్షుడిగా చౌటపల్లి తిరుపతి నియామకం


**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన పద్మశాలి సేవా సంఘం ఎన్నికలలో పట్టణ అధ్య క్షుడిగా చౌటపల్లి తిరుపతి గెలు పొందారు. అలాగే ఉపాద్యాక్షులుగా ఎనగందుల శంకర్,ప్రధాన కార్యదర్శిగా అందె లక్ష్మణ్,కోశాధికారిగా అంకం లింబాద్రి ఎన్నికల్లో గెలుపొందారు. పట్టణ అధ్యక్షుడిగా నియామకమైన చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ మా ఎన్నికకు కృషి చేసిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ,సంఘ అభివృద్ధికై సభ్యులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.కాగా ఎన్నికైన వారిని పలువురు అభినందించారు.ఈ కార్యక్ర మంలో అంకం భూమయ్య,గూడూరు రాజయ్య,ధర్మపురి మల్లేషం, అంకం లక్ష్మినారాయణ,కస్తూరి సత్యం,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి యువకుడు మృతి

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శెకల్ల గ్రామానికి చెందిన ఠాగూర్ సాయి తేజ్‌సింగ్(21) శనివారం అతని మిత్రుడి బజాజ్ పల్సర్ బండి మీద రాత్రి శెకల్ల గ్రామం నుండి జగిత్యాలకు వెళ్తుండగా మార్గమధ్యలో రాత్రి 9.30 గంటలకు నల్లగుట్ల శివారులో మూల మలుపు వద్ద పల్సర్ బైక్ పైనుండి ప్రమాదవశాత్తు కింద పడిపోగా తలకు,ఇతర చోట్ల బలమైన గాయాలు అవడంతో చికిత్స నిమిత్తం జగిత్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు.అతని బాబాయ్ ఠాకూర్ సుధీర్ సింగ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## మీ పిల్లల్ని, మీ ఊరి ప్రభుత్వ బడిలోనే చదివించండి

### మీ డబ్బులు మీ దగ్గరే, మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర

### 1నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన

### అయ గ్రామాల్లోని వాట్సప్ గ్రూపుల్లో విద్యాశాఖ వినూత్న ప్రచారం

**చిగురుమామిడి, ప్రభాతవార్త**


చిగురు మామిడి మండలంలోని ప్రభుత్వ పాఠ శాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ యాజమాన్యాలు వినూత్న పద్ధతిలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపుల్లో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదుపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం జూన్ నెలతో బడి ఈడు



పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలంటూ ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట పేరుతో ఇప్పటికే కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్లు మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చేరిన విద్యార్థులకు అడ్మిషన్ ఫీజు లేదు, రెండు జతల ఉచిత యూనిఫామ్‌లు, ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న బోజనం, మన ఊరు మన బడి పథకం ద్వారా త్రాగు నీరు, మరుగుదొడ్లు, మూత్ర శాలల సౌకర్యం, అన్ని తరగతి గధుల్లో గ్రీన్ చాక్ బోర్డులు, కూర్చోవటానికి బేంచీలు, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, ప్రతి నెల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం, అభ్యాసంలో వెనుకబడిన విద్యా ర్థులకు ప్రత్యేక తరగతులు, అనుభవజ్ఞులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలు, పాఠశాలల యాజ మాన్య కమిటీలు ప్రచారం చేసు కుంటు న్నాయి. విద్యా సంవత్సర ఆరంభంలో ఉన్న ప్రచారం విద్యా సంవత్సరం ముగిసే వరకు ఉండాలని, ఉపాధ్యాయుల కొరత లేకుండా ఉంటే బాగుంటుందని, విద్యార్థుల సంఖ్య ప్రకారంగా ఉపాధ్యాయుల సంఖ్య కచ్చితంగా ఉండాలని విద్యాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా గ్రామాల గ్రామస్థులు విద్యాశాఖను ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కోరుతున్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు తాటిపల్లి విద్యార్థి ఎంపిక

**మల్యాల,ప్రభాతవార్త :**



మల్యాల మండలం తాటిపల్లి జెడ్పి హైస్కూల్‌కు చెందిన విద్యార్థి కొత్తపెల్లి వివేక్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడు.ఈనెల 6 నుండి 8 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్‌లో జరిగే 13వ మినీ జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ అండర్ 13 విభాగంలో విద్యార్థి వివేక్ ఎంపిక కావడం పట్ల జెడ్పి హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు కండ్లే గౌతమ్ కృష్ణారావు విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వీరయ్య,సర్పంచ్ బింగి జోష్ణవేణు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణంలోని పురాణిపేట్ శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాలలో 1989-90లో 10వ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జగిత్యాలలోని హోటల్ వశిష్ట ఇన్‌లో ఆదివారం నిర్వహించారు.చిన్ననాటి మిత్రులందరు ఒకే వేదికపై కలవడంతో భావోద్వేగానికి గురయ్యారు.యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆ నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు.విందు వినోదాల్లో మునిగి తేలారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం పాఠశాలలో చదివిన స్థానిక విద్యార్దులైన ఎన్నాకుల శ్రీకాంత్,చిత్రబాను రత్నాకర్,గుడికందుల మహేష్,చౌడారపు రాంకిషన్‌గుప్త,టిఎల్‌ఎన్ చారి తమవంతు సహాయ సహకారాన్ని అందించగా వారిని తోటి మిత్రులు కొనియాడి అభినందించారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలి

### - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య

**జమ్మికుంట, ప్రభాతవార్త.**

ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలోని ఆయన నివాసంలోఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శనివారం నిర్వహించిన రైతు దినోత్సవం సందర్భంగా ఆబాది జమ్మికుంటలో రైతు వేదిక వద్ద రైతులతో మీటింగ్ జరుగుతుండగా, ఆబాది జమ్మికుంటకు చెందిన బుర్ర కుమార్ గౌడ్ అనే రైతు రుణ మాఫీ, అకాల వర్షం నష్టపరిహారం



ఎందుకు ఇస్తలేరని అని అడిగినందుకు స్థానిక ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి రైతు వేదికలో రైతును పట్టుకొని సిగ్గుందా, నీకు సిగ్గు శేరం ఉందా అని బూతు మాటలు అనడం అతని అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఆ మాటలను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, బుర్ర కుమార్ గౌడ్‌నే కాదు రాష్ట్రంలో ఉన్న రైతులందర్నీ తిట్టినట్లుగానే మేము భావిస్తున్నామని, రైతుకు, రైతులకు క్షమాపణలు చెప్పాలని మొలుగూరి సదయ్య డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన రైతులకు, బుర్ర కుమార్ గౌడ్ రైతుకు అండగా ఉండి పాడి కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మొలుగూరి సదయ్య, సలీం పాషా, కసబోజుల వెంకన్న, సతీష్ రెడ్డి, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పొనగంటి రవీందర్, నాగేందర్, చెంచాల శ్రీనివాస్, మైస సురేష్, పుల్ల రవి, మడిపల్లి అశోక్, అక్కినపల్లి మహేందర్, చిలువేరు రాజమౌళి, అమ్మ సంపత్ తదితరులున్నారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రి రాజీనామా చేయాలి

### సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఒడిశాలో జరిగిన మూడు రైళ్ల ఢీకొన్ని సంఘటనలో జరిగిన ప్రాణ నష్టానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తన పదవీకి రాజీనామా చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనక రాజ్ డిమాండ్ చేశారు. రైల్వేలో ప్రమా దాల నివారణకు వేలాది



కోట్ల రూపాయల వ్యయంతో కవచ్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ ఇంత ఘోర ప్రమాదం జరగడం రైల్వే శాఖ అధికారుల, కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతుందని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబానికి యాభైలక్షల రూపాయలు చెల్లించాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పేరుకు పెద్ద దేవస్థానం.. కానీ ఆర్టీసి బస్సుకు దిక్కులేదు..

- బస్‌సౌకర్యం లేకపోవడంతో భక్తుల ఇక్కట్లు
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మట్టపల్లికి 7 షటిల్ బస్సులు, నేడు ఒక్క బస్‌లేదు
- ఆటోవాళ్లదే రాజ్యం, ప్రయాణీకుల జేబుకు చిల్లు



మఠంపల్లి జూన్ 4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి బస్ సౌకర్యం లేదంటే ఎవరైనా ఆశ్చర్య పోవలసిందే. పవిత్ర కృష్ణానదితీరాన స్వయంభువుగా వెలసి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం ఈ దేవాలయం. నృసింహసాలగ్రామ పంక్తివలె శోభిల్లుతున్న దేవాలయాలలో వాడపల్లి, మట్టపల్లి, కేతవరం, యాదాద్రి, మంగళగిరి లాంటి పుణ్యక్షేత్రాలుగా శోభిల్లుతున్న దేవాలయాలలో మట్టపల్లి ఒక టి. చరిత్రావలోకనంకు కందని కాలంనుడి నేటికి మహా విఖ్యాతితో నిలిచి ఉన్న మట్టపల్లి దేవాలయం మానవకోటి కి సంసేవ్యమై ప్రకాశిస్తుంది. అట్టి దేవాలయానికి బస్సు నడిపేందుకు ఆర్టీసివారు లాభ నష్టాలు బేరీజు వేసుకొని పూర్తిగా బస్సులు నడపకుండా ఆపివేయడంతో నిత్యం దేవాలయానికి వచ్చే భక్తులు అనేక ఇబ్బందులు పడుతు న్నారు. దేవాలయ ప్రాంగణంలో వివిధ కులాలకు చెందిన సుమారు 15 అన్నదాన సత్రాలు, చెన్నైకి చెందిన ముకూర్రు పీఠం ఉంది. ప్రతిరోజు దేవాలయంలో నిత్యకళ్యాణం జరుగుతుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి నిత్యం భక్తులు మట్టపల్లికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మట్టపల్లికి రావాలంటే నేడు భక్తులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. నిత్యం ముకూర్రు పీఠంలో పూజాకార్యక్రమాలు జరుగుతుంటాయి. చెన్నై నుండి మట్టపల్లికి భక్తులు వస్తుంటారు. కోదాడ నుండి మట్టపల్లికి రావాలంటే ఆటోవాళ్లదే ఇష్టారాజ్యం. వారు ఎంత చెపితే అంత ఇవ్వాల్సిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బస్‌సౌకర్యం లేని ప్రాంతాలకు రోడ్లు వేసి బస్సుసౌకర్యం ఏర్పాటు చేస్తుంటే డబల్ రోడ్డు సౌకర్యం ఉండి కూడా బస్సులు నడపక పోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మట్టపల్లికి 7 షటిల్ బస్సులు..**

తెలంగాణ రాష్ట్రం విడిపోక ముందు మట్టపల్లి దేవస్థానంకు కోదాడ, హుజూర్‌నగర్ నుండి 7 షటిల్ బస్సులు నడిపేవారు. అప్పటికీ మట్టపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం కూడా జరగలేదు. ఇపుడు కృష్ణానది మీద బ్రిడ్జి నిర్మాణం జరిగిఆంధ్ర ప్రాంతం నుండి వివిధ పనుల నిమిత్తం అనేక మంది ప్రయాణీకులు హుజూర్‌నగర్, కోదాడ, వివిధ ప్రాంతాలకు నిత్యం వస్తుంటారు. పనులు పూర్తి చేసుకొని తిరిగి వెళుతుంటారు. హుజూర్‌నగర్ నుండి మఠంపల్లి, మట్టపల్లికి ప్రతి 5 నిమిషాలకు ఒక ఆటో వెళుతుంది. అంటే హుజూర్‌నగర్‌లో ప్రతి 25 నిమిషాలకు ఒక బస్ నిండుతుంది. అంటే ప్రయాణీకులు నిత్యం వందలాదిగా మట్టపల్లి, మఠంపల్లి నుండి హుజూర్‌నగర్ వెళుతుంటారు.మట్టపల్లికి వస్తుంటారు. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఆర్టీసి వారు ఒక్క బస్‌కూడా నడపకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. హుజూర్‌నగర్‌నుండి సుమారు 150 ఆటోలు మఠంపల్లి, మట్టపల్లి ప్రాంతాలకు ప్రయాణీకులతో వెళుతున్నాయంటే ఆర్టీసివారికి అర్థంకావడం లేదా, లేదా ఇంకేమైనా మతలబు ఉందా అని ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు.

**నదీ పరివాహక ప్రాంతాలకు, దేవాలయాలకు బస్సు తప్పకుండా నడపాలి..**

కృష్ణానది ఆవలి ఒడ్డు అయిన ఆంధ్ర ప్రాంతం నుండి వారి బస్సులలో ప్రయాణీకులను మట్టపల్లికి తీసుకు వస్తారు. మట్టపల్లిలో దిగిన ప్రయాణీకులు వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేకపోతే అనేక ఇబ్బందులుపడతారు. అదేవిధంగా పవిత్ర పుణ్యక్షేత్రంకు బస్సులు తప్పకుండా నడపాలి అనే ఆర్టీసి నియమ నిబంధనలలో రూల్‌నెం.4 ప్రకారం నదీ పరివాహక ప్రాంతాలకు, ప్రముఖ దేవాలయాలకు బస్సులు నడపాలి అని ఆర్టీసివారికి తెలియదా..? మట్టపల్లి దేవాలయం తెలంగాణలో ఉంది కానీ ఒక్క బస్సు నడవదు. ఆంధ్ర ప్రాంతం నుండి మట్టపల్లికి నర్సారావుపేట, పిడుగురాళ్ల, దాచేపల్లి డిపోల నుండి బస్ సౌకర్యం ఏర్పాటు చేసి ప్రతి గంటకు మట్టపల్లి నుండి ఆంధ్రప్రాంతానికి బస్సు వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేసి నడిపిస్తున్నారు. కానీ మన ఆర్టీసివారికిఇవేమీ కానరావడం లేదు. పలుమార్లు దేవస్థానం వారు ఈ ప్రాంత ప్రజలు మట్టపల్లికి బస్ నడపాలని కోదాడడిపో మేనేజర్‌కు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టపల్లి దేవస్థానంకు బస్సులు నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

**మట్టపల్లికి బస్సు నడపాలి..**

**- మన్నెం శేషిరెడ్డి, మట్టపల్లి దేవస్థాన పాలకవర్గ డైరెక్టర్**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో నిత్యం దేవా లయానికి వచ్చే భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసి వారు వెంటనే స్పందించి ప్రతి గంటకు హుజూర్‌నగర్ నుండి కోదాడ నుండి ప్రతి గంటకు ఆర్టీసి బస్సులు నడిపేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.ఆటో వారు ఇష్టానురీతిగా ప్రయాణీకుల నుండి డబ్బులు వసూలు చేస్తూ ప్రయాణీకులను దండుకుంటున్నారు. అధికారులు స్పందించి బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలి.

# రైతు బాంధవుడు సిఎం కెసిఆర్

**దశాబ్ధి ఉత్సవాల్లో ఎంపిపి,జడ్పీటిసి**

కట్టంగూర్, జూన్ 4 ప్రభాతవార్త

రైతు బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కట్టంగూర్, పామన్‌గుండ్ల, అయిటి పాములలోని రైతు వేదికల వద్ద జరిగిన తెలంగాణ రైతు దినోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని కల్మెరరోడ్డు నుంచి కట్టంగూర్ రైతు వేదిక వద్దకు ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులతో కలిసి ఎడ్లబండ్లు, డప్పువాయిద్యాలు, కోలాటంతో భారీ ర్యాలీగా తరలివెళ్లారు. అక్కడ రైతు వేదిక వద్ద సమావేశాన్ని నిర్వహించి రైతులతో మాట్లాడించి ప్రగతి నివేదికలను చదివివినిపించి రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రైతులకు అన్నివిధాలుగా మేలు చేకూరిందన్నారు. రైతులకు రైతుబీమా, రైతుబంధు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని గుర్తుచేశారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణమాత్రమే అన్నారు. ఆయా కార్యక్రమాల్లో నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం గౌరవా ధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గుండగోని రాములుగౌడ్, తవిడబోయిన భవాణీ, బద్దం శ్రీనివాస్‌గౌడ్,వడ్డె ఎసి సైదిరెడ్డి, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్,ఎఈఓ పం ˘శురాములు, ముజాహిత్ నాయక్, డిప్యూటీ తహశీల్దార్ జూకూరు సుకన్య,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, ఎపిఎం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, రైతు సమన్వయ కమిటీలు, రైతులు పాల్గొన్నారు.



# నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- వేములకొండ పుల్లయ్య**

తిరుమలగిరి సాగర్, జూన్ 04, ప్రభాతవార్త:

మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వచ్చిన నకిలీ పత్తి విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదివారం మండలంలోని రాజవరం గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రైతులు పత్తి పంటను నమ్ముకుని అధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. గత సంవత్సర కాలంలో 80 శాతం నాసిరకం పత్తి విత్తనాలను రైతులకు ఇవ్వడం వలన రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని అన్నారు. ఒక ఎకరానికి 12 నుంచి 15 క్వింటాల పత్తి రావాల్సి ఉండగా గత ఏడాది పత్తి ఎకరానికి మూడు క్వింటాలే దిగుబడి వచ్చిందన్నారు. ఈ సంవత్సరం కూడా కల్తీ పత్తి విత్తనాలు అమ్ముతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పత్తి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని అయన కోరారు. కార్యక్రమంలో మేకల సైదులు, పిల్లి వెంకన్న, పిట్టల శంకరయ్య, ఎం. శ్రీనయ్య, బుర్రి మధు, మేకల చిన్న ఈద్దయ్య, పెంటబోయిన వెంకటేశ్వర్లు, దండం దుర్గయ్య తదితరులు ఉన్నారు.



# డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్నను సన్మానించిన యువజన కాంగ్రెస్ నాయకులు

జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త

డిసిసి అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన చెవిటి వెంకన్న యాదవ్‌ని జాజిరెడ్డిగూడెం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, ఎల్లంల కొమిరెల్లి, దాసరి రవిందర్, ఆకార శ్రీనివాస్, మామిడి నాగరాజు, నోముల నరేష్, అమీన్, రాంబాబు, యాదయ్య, మధు, ప్రవీణ్, రవి, నజీర్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వ్యవసాయరంగానికి పెద్దపీట

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

*డిండి, జూన్ 4 (ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుంది అని శాస్త్రమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం దిండి సాయిబాబా టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకానికి రూ.6000 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు రూ.2880 కోట్లు ఖర్చు చేసిందన్నారు. నల్గొండ జిల్లాలో అన్ని ప్రాజెక్టులు 6 నుంచి 7 నెలల్లో నీళ్ల నింపడానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు.ఎస్ఎల్‌బిసి టన్నెల్ విషయంలో సాంకేతిక సమస్యతో 44 కిలోమీటర్ల గాను 35 కిలోమీటర్లు పూర్తయిందన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం 65 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్తు అందించడానికి గత ఏడాది పదివేల కోట్లు కేటాయించడం ప్రస్తుతం 12 వేల కోట్లు కేటాయించింది అన్నారు. పత్తి రైతుకు రైతు బీమా రైతు బీమా కోసం 3500 చెల్లించి ఎల్ఎస్ఐసి చెల్లించి బీమా చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. జలాశయం తలుపులు పూర్తిచేసే విధంగా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ విషయంలో ఆరు లక్షల టన్నులు పూర్తయిందన్నారు మిల్లర్ మిల్లర్లకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం బియ్యం దాన్యం కొనుగోలు చేయలేకపోవడంలో నిరాకరించిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్, దేవరకొండ ఎంపిపి నల్లగాసు జాన్‌యాదవ్, బిఆర్ఎస్ మండల నాయకులు బాదమోని శ్రీనివాస్‌గౌడ్, గుర్రం రాములు, లక్ష్మారెడ్డి, ఉపసర్పంచి వెంకటేష్, దొంతినేని యాదగిరిరావు, పేరువాల చంద్రారెడ్డి, పర్వతరెడ్డి, ఎలకుర్తి వేణుగోపాల్, పానుగంటి లక్ష్మీనర్సింహ, జూలూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో కేసీఆర్ అంతు చూద్దాం తరిమికొడదాం

### -నియంత ముఖ్యమంత్రిని గద్దె దించి సామాజిక తెలంగాణను సాధించుకుందాం
### -మరో ఉద్యమానికి నడుము బిగిద్దాం ..
### -భువనగిరి జిల్లా కేంద్రంలో బిజేపీ నాయకులు ఈటెల రాజేందర్

*భువనగిరి, ప్రభాతవార్త :*

భువనగిరి జిల్లా కేంద్రంలో బిజేపీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా నిర్వహించిన అలాయి బలాయి కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజేపీ నాయకులు ఈటెల రాజేందర్, మాజీ ఎంపీ డా.బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నగేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అద్దంకి దయాకర్, బిజేపీరాష్ట్ర స్పోకెన్ రాణి రుద్రమదేవీ, ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, సీనియర్ జర్నలిస్టు పోశం యాదగిరి తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో అధికార పార్టీని చెండాడి రానున్న ఎన్నికల్లో నియంత కేసీఆర్‌ను గద్దె దించి రాష్ట్రం నుండి తరిమికొడదామని పార్టీలకు అతీతంగా పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ విముక్తి కోసం కవులు, కళాకారులు, మేధావులు మరో పోరాటానికి సిద్ధం కావాలని దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనంతో బీఆర్ఎస్ ప్రచారం చేసుకుంటూ కలెక్టర్‌లను ఇతర శాఖల ఉన్నత స్థాయి అధికారులను బానిసలుగా వాడుకుంటుందని వక్తలు, నాయకులు ఆరోపించారు.





తెలంగాణ ఆట పాట ముచ్చట అలాయ్ .. బలాయ్ కార్యక్రమాన్ని బిజేపీ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆధ్వ్యంలో స్థానిక బెల్లి లలిత ప్రాంగణం ఎమ్మెన్నార్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే డా.కే.నాగేష్‌లు పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట కోట్లాది రూపాయలను వెచ్చించి బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి అధికారులతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతు వేదికలో దావతుల రూపంలో రైతులను మోసగిస్తున్నారని అన్నారు. తెలంగాణ సాధనలో ఆస్తులు ప్రాణాలు సర్వసం కోల్పోయిన ఉద్యమ నాయకులను సీఎం కేసిఆర్ అణచివేసి రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. తెలంగాణ బిడ్డలు ఎంతో పౌరుషం ఉద్యమ స్ఫూర్తి కలిగిన మట్టి బిడ్డలని, అణిచివేతలు దుఃఖాన్ని బాధలను భరిస్తారు కానీ ఆత్మగౌరవాన్ని అమ్ముకోరని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో భువనగిరి జిల్లా నుండే ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఆస్తులు సర్వసం ఎంతంగాణ కోసం దారపోశారని ఆలాయి బలాయి దూమ్ ధాం కార్యక్రమాలతో తెలంగాణ సంస్కృతి సంద్రపాయాలు దేశానికి చాటిన ఘనత జిట్టా బాలకృష్ణారెడ్డిదేనని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు చైతన్యాన్ని కలిగించిన ధర్నా చౌక్‌ను లేకుండా చేసిన కేసిఆర్ తెలంగాణలో ఆటపాటలకు లాక్ వేశాడని అన్నారు. కవులు, కళాకారులు, మేధావులు ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు పిడికిలి బిగించి తెలంగాణ సాధించుకుంటే వారి ఆకాంక్షలను కేసిఆర్ మర్చిపోయి నియంత పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం రాష్ట్ర ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ .. కేసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి అప్పుల తెలంగాణగా మార్చారని రాష్ట్రాన్ని అప్పు స్వప్పు డప్పుగా మార్చారని ఆరోపించారు. సీఎంకు ప్రగతి భవన్‌లో ప్రజలకు ఫిర్యాదులు చేయడానికి అవకాశం ఇవ్వకుండా గేటు తాళం వేస్తే ప్రగతి భవన్‌ను బద్దలు కొట్టే రోజు వస్తుందని హెచ్చరించారు. ట్రిబుల్ ఆర్ రోడ్డు బాధితులు న్యాయమైన హక్కులు కోరితే ప్రభుత్వం వారివారిపై నాన్ టేబుల్ కేసులు పెట్టి జైల్లో వేయడం కేసిఆర్‌కి చెల్లిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్, బిజేపీ రాష్ట్ర స్పోకెన్ రాణి, రుద్రమదేవీ, బీజుపీ భువనగిరి నియోజకవర్గం పడమటి జగన్మోహన్‌రెడ్డి, ఇన్నారెడ్డి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, బట్టు రామచంద్రయ్య, మాటూరి అశోక్, ఉమారాణి, బండ్రు శోభారాణి, ప్రజా ఉద్యమ నౌక ఏపూరి సోమన్న, జిట్టా సంతోష్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కళాకారుల బృందం ఆటపాట ఉద్యమాకారులను ఆకట్టుకుంది. మలిదశ ఉద్యమంపై జరిగిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు.

## అలాయ్ .. బలాయ్ వేదికలు అభివృద్ధికి బాటలు కావాలి

*భువనగిరి, ప్రభాతవార్త :*

అలాయ్ బలాయ్ ధూంధాములు ఏదైనా సరే ప్రజలు అభివృద్ధికి వేదికలు కావాలని దేశంలోని అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం భువనగిరిలో ఆయన శిష్యుడు బిజేపీ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అలాయ్, బలాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దత్తాత్రేయ హాజరయ్యారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ .. ఒక మంచి కార్యక్రమానికి అందరూ సహకారం కావాలనే ఆలోచనతోనే పురుడు పోసుకున్న కార్యక్రమం అలాయి బలాయి అని అన్నారు. ప్రజలకు మంచి జరగాలని వివిధ రాజకీయ పార్టీలకు ఒక వేదిక మీదికి తేవడానికి ఎంతో కష్టసాధ్యమైదని అన్నారు. ఎలాగైనా అన్ని వర్గాల వర్గాలను ఏకతాటిపైకి తీసుకొచ్చేడానికి అలాయి బలాయి ప్రజల అభివృద్ధికి వేదిక కావాలని అన్నారు. ఇది రాజకీయ వేదిక కానప్పటికి అన్ని ప్రాంతాలు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారాలని సకల జనులు సభండవర్గాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికి భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని కోరారు. గతంలో నల్లగొండ జిల్లా ప్రాంతంలో ఫ్లోరైడ్ రక్కసితో ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని ఈ ప్రాంత ప్రజలు నివారణకు ఉద్యమం చేపట్టిన కాలంలో నేను కేంద్ర మంత్రిగా పనిచేస్తున్నాని నాడు ప్రధానమంత్రి వాజ్‌పేయికి దృష్టికి తీసుకుఎళ్ళి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు దేశవ్యాప్తంగా గుర్తించే విధంగా కృషి చేస్తున్న జిట్టా బాలకృష్ణారెడ్డిని కవులను కళాకారులను అభినందిస్తున్నానని అన్నారు. విద్యా, విద్యం, ఆరోగ్యం తెలంగాణలో అభివృద్ధి చెందాలని రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంలో కళాకారుల కవుల జర్నలిస్టుల పాత్ర గణనీయమైనదని అన్నారు. తాను రాజ్యాంగబద్ధమైన పదవులు ఉన్నందున ఇక్కడ రాజకీయాలు మాట్లాడుకూడదని ఏది ఏమైనా తెలంగాణ ఆకుపచ్చని తెలంగాణా అభివృద్ధి సాధించాలని అందుకు అందరూ భాగస్వాములు కావాలని గవర్నర్ దత్తాత్రేయ అన్నారు. కళాకారుడు ఎప్పుడు సోమన్న తన కళాబృందంతో ఆడిపాడిన పాటలను



గవర్నర్ ఆస్వాదించారు. ఈ సందర్భంగా జిట్టా బాలకృష్ణారెడ్డి దత్తాత్రేయను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపూరి సోమన్న కళాకారులు, ఉద్యమకారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సేవలో అన్నపూర్ణ ఐపీఎస్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామివారిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్ అండ్ ఎస్పీ విజిలెన్స్ అధికారిణి అన్నపూర్ణ ఐపీఎస్ ఆదివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ముందుగా వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అన్నపూర్ణ కుటుంబసభ్యులు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## పోలీసు ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో సురక్ష ర్యాలీ

భువనగిరి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో టౌన్ పోలీసు స్టేషన్ నుండి 100 మీటర్ల జాతీయ జెండాతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పోలీసు, ఎక్సైజ్ శాఖ, సిబ్బందితో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ, పోలీసు అమరవీరుల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి డీసీపీ రాజీవ్‌చంద్ర స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఢివారీలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనుంజయ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరచారి, పోలీసు, పోలీసు ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నేరేడుచర్లరూరల్ జూన్ 4 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 1994-95 సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రూ.10వేల విలువ గల టేబుల్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్య క్రమంలో అప్పటి గురువులు, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, భిక్షం, విద్యార్థులు వల్లభనేని సతీష్, కోటేశ్వరరావు, శ్రీకాంత్, సైదులు, శంకర్, జానయ్య, శ్రీను, నాగలక్ష్మి, మమత, అనిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

త్రిపురారం,4జూన్, ప్రభాతవార్త:

ఉరేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన నాంపల్లి రేణుక(25) ఆదివారం ఉదయం 6గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. బజారుకు వెళ్లి వచ్చిన భర్త ఏడుకొండలు, మృతురాలి తల్లి వజ్రమ్మ మృతురాలు రేణుక కనిపించకపోవడంతో చుట్టుపక్కల విచారించగా ,ఆచూకి లభ్యం కాకపోవడంతో కిటికీలోంచి చూడగా ,ఫ్యానుకు ఉరివేసుకుని ఉందని, చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిపారన్నారు. చందంపేట మండలం తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన రాసునూరి గురవయ్య,వజ్రమ్మల కుమార్తె అయిన మృతురాలు రేణుకకి నిడమనూరు మండలం మారేపల్లికి చెందిన నాంపల్లి ఏడుకొండలుతో నాలుగేళ్ల క్రితం వివాహం అయ్యిందని, వారికి 3సంవత్సరాల కుమార్తె ఉన్నట్లు తెలిపారు. మాడుగులపల్లి మండల విశాఖ కంపెనీలో దినసరి కూలీగా పని చేస్తున్న మృతురాలి భర్త ఏడుకొండలు భార్యమృతితో కుంగిపోయారు. తహసీల్దార్ కెసి ప్రమీల పంచనామా నిర్వహించారు. మృతురాలి తండ్రి గురువయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సత్తు రామయ్య తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రకీలకం

కొండమల్లేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త



శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర చాలా కీలకమని వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో సురక్షా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేంధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, ఎస్ఐ వీరబాబు, బోడగిరి, రావుల సత్యనారాయణ, బూడిద మల్లేష్, గుమ్మడవెల్లి జనార్ధన్, కబీర్, తుకారాం తదితరులున్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

నేరేడుచర్లటౌన్ జూన్ 4 ప్రభాతవార్త

ప్రభుత వ్ం రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 3నుండి చేపట్టిన నిరవధిక బంద్‌లో భాగంగా ఆదివారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు రేషన్ డీలర్లు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు రేషన్ డీలర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే చాలీ చాలని కమీషన్లతో ఇబ్బందులుపడుతున్నామని, పెరుగుతున్న ధరలతో డీలర్ల కమీషన్ పెంచాలని, డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వందృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కర్ణం



పాండయ్య, ఉపాధ్యక్షులు షేక్ అబ్బా స్, డీలర్లు చందమళ్ల సైదులు, గెల్లి లక్ష్మినారాయణ, వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాసరెడ్డి, పెద్దపంగ రామ్‌కుమార్, కె.శ్రీకాంత్, కొమరాజు నరేష్, నడ్డి నరేష్, జాని, గణేష్, దామరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష దినోత్సవ వేడుకలకు బయలుదేరిన పోలీస్‌లు

త్రిపురారం,4జూన్, ప్రభాతవార్త:

స్వరాష్ట్ర తెలంగాణ అభివృద్ధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సమాజ సేవలో పోలీసుల పాత్ర కీలకం అని ఏఎంసి చైర్మన మర్ల చంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం నల్లగొండలో నిర్వహించే సురక్ష దినోత్సవంలో పాల్గొనేందుకు పోలీసులు బయలుదేరిన వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీస్‌ల పాత్ర,9ఏళ్లలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి సంక్షేమంలో వారి పాత్ర ,చేపట్టిన సంస్కరణలు , విశిష్టతపై ఉన్నతాధికారులు అందించే సందేశాన్ని వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్తు రామయ్య, సిబ్బంది వీరయ్య శ్రీనివాస్,



యువకులు అవిరెండ్ల పండు, రాకేష్, మహేష్,వెంకటేష్, రోహిత్ కుమార్, చింటూ , అఖిల్, పవన్,తదిరులు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి

కొండమల్లేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త



డ్రైనేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేంధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని 8, 9 వార్డుల్లో జడ్‌పిటిసి నిధులతో చేపడుతున్న అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు, పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ అధిక నిధులు కేటాయించడంతో గ్రామాలకు మహర్ధశ వచ్చిందని అన్నారు. జడ్‌పిటిసి నిధులతో దశలవారీగా మండల పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట వార్డు సభ్యుడు బొడిగె శంకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు నజీర్ మౌలానా, కాలనీవాసులు తదితరులున్నారు.

## హజారీగూడెం శివాలయంలో పూజలు నిర్వహించిన జానా

హాలియా, ప్రభాతవార్త. జూన్ 4:

అనుముల మండలం హజారీగూడెం గ్రామంలో శివాలయ ప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం నిర్వహించిన హోమ కార్యక్రమంలో మాజీ సీఎల్పీ నేత, ఏఐసీసీ సభ్యులు కుందూరు జానారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రాంత ప్రజలను చల్లగా చూడాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వహాకులు జానాను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, కుంటిగొర్ల శ్రీనివాస్, బుగ్గయ్యయాదవ్, సంద్రాల వెంకటేశ్వర్లు, కుంటిగొర్ల పాపయ్యయాదవ్, కృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాగెండ్ల మట్టారెడ్డి, నాగెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ వెంకట్‌రెడ్డి, ఓబులనేని రామకృష్ణ, ఓబులనేని బుచ్చిబాబు, రాంబాబు, సైదాచారి, శివాయల కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అరకల ఊరేగింపు, వైభవంగా ఏరువాక పండుగ

మేళ్ళచెరువు జూన్ 4 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో తరతరాల నుంచి వస్తున్న ఆచార సాంప్రదాయం ప్రకారంగా వేలాదిమంది రైతుకుటుంబాలు ఏరువాక పున్నం అరకల పండుగను వైభవంగా నిర్వహించారు. రైతులంతా ఎద్దులను శుభ్రంగా కడి గి అలంకరించి ఎద్దులపై పసుపు కుంకుమలతో శ్రీరామ, లక్ష్మణ అనేక దైవనామాలను లిఖించి అరకలు కట్టి మేళ తాళములతో ఏరువాక సాగారో అన్నో రైతన్న అనే వ్యవసాయ జానపద పాటలతో పురవీధులలో అరకల ఊరేగింపు కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. గ్రామంలోని అరకలన్నీ ఊరేగింపులో పాల్గొని అరకల గణపతిఆలయంలో అరకలను ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయించే కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. సకాలంలో వర్షాలు కురవాలని, పాడి పంటలు పుష్కలంగా ఉండాలని, మంచి ఆరోగ్యాలు ప్రసాదించమని గణపతిస్వామి వారిని రైతులంతా ప్రార్థించారు. ఏరువాక పూర్ణిమ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో రైతులంతా అరకల పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్య క్రమాలలో సర ్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఉపసర్పంచ్ బుస్సా లక్ష్మీశ్రీనివాసరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు కాకునూరు శంభిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, ఆలయ చైర్మన్ వట్రా వెంకటరెడ్డి, బాల వెంకటరెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, ఇరిగెల రామకృష్ణారెడ్డి, పెండ్లి లచ్చయ్య, పండ్ల భిక్షమయ్యతో పాటు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## రామాలయం,కనకదుర్గమ్మ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

త్రిపురారం,4జూన్, ప్రభాతవార్త:

మండలంలోని రాగడప గ్రామంలో రామాలయం,కనకదుర్గమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్స వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా దేవాలయాలను మామిడి తోరణాలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా సంప్రదాయబద్ధంగా అలంకరించారు. బిఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు బోనమెత్తి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిడమనూరు ఏఎంపి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా గ్రామ దేవతలను ఆరాధిస్తారని తెలిపారు. గ్రామంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో,పాడిపంటలతోసుభిక్షంగా ఉండేలా దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. కులాలకతీతంగా ఈ వేడుకలలో ఆనందోత్సాహాలతో చిన్నపెద్ద తేడా లేకుండా బంధు మిత్రుల రాకతో గ్రామంలో పండుగ శోభ సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గట్టిగొర్ల పెద్దులు, రేపూరి కోటయ్య, బొల్లం వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటిసి పోషబోయిన సైదులు, నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, యూసుఫ్, రాములు, వెంకన్న, రమేష్, భిక్షం,తదితరులు పాల్గొన్నారు.



## శివాలయ అభివృద్ధి కమిటి సమావేశం

చింతపల్లి,4జూన్, ప్రభాతవార్త:

చింతపల్లి రాజరాజేశ్వరి శివాలయ అభివృద్ధి కమిటి సమావేశం ఆదివారం ఆలయ చైర్మన్ కొమిరెట్టి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది.సమావేశంలో ఆలయానికి సంబందించి పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఆలయ ప్రహారీగోడ, నీటి సంపులు, మైకోసెట్,వర్షపు నీరు నిలువకుండా తగిన ఏర్పాట్లు, ఫ్లోరింగ్, తదితర విషయాలపై చర్చించి,వాటి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా శివాలయంలో చేపట్టే పనులకు తమ వంతుగా దాతలు కొక్కొండ నారాయణ, లింగంపల్లి చంద్రకాంత్ , ఆగిరు నరేందర్, చెట్లపల్లి సత్యనారాయణలు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు ,భక్తులు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదేవిదంగా సోమవారం ఉదయం వాస్తు సిద్ధాంతి సత్యనారాయణ గురుస్వామి విచ్చేయనున్నారని భక్తులు, పెద్దలు, గ్రామస్తులు పాల్గొనాలనిఅన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతపల్లి గ్రామ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, చెనమోని రాములు,శివర్ల రమేష్, కొమ్ము యాదయ్య, పిల్లి వెంకన్న, బొలసాని సత్యనారాయణ, గోవిందు, రవి ,కదారి శ్రీను, గోవింద్ ప్రసాద్, వనమాల వెంకటేష్, కొప్పుల శ్రీను, బొడ్డు మహేష్,ఎం.శ్రీశైలం, యాదయ్య, మోర వెంకటరమణ, సోమరాజు ప్రదీప్, గజ్జె అభినవ్, సిద్దగోని సత్యనారాయణ, నాల్ల సురేష్,కంచుకట్ల సాయి,కుందేళ్ల శ్రీశైలం, జక్కుల రమేష్.జెనిగల రవి, కుకుడాల చింటూ,తదితరులుపాల్గొన్నారు.



## నారాయణరెడ్డిని పరామర్శించిన మాజీ సీఎల్పీ నేత జానా



హాలియా, ప్రభాతవార్త. జూన్ 4:

అనుముల మండలం హజారీగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటుక నారాయణరెడ్డిని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా నారాయణరెడ్డిని యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని తనకు అవసరమైనటువంటి వీల్ చైర్‌ను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, డాక్టర్ వెంకట్‌రెడ్డి, నాగెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, నాగెండ్ల మట్టారెడ్డి, రాంబాబుగౌడ్, ఓబులనేని రామకృష్ణ, ఓబులనేని బుచ్చిబాబు, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు నిర్వహించే పరీక్ష విధానాన్ని ఉపసంహరించుకోవాలి

పెన్‌పహాడ్, జూన్ 4, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో మైదాన, గిరిజన ప్రాంతాల్లో పని చేస్తున్న ఆశా వర్కర్లకు నిర్వహించే పరీక్ష విదానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని పని చేస్తున్న ఆశ వర్కర్లకు స్కేల్‌తో కూడిన వేతనం ఇవ్వకుండా ఎంతో అనుభవం గడిచిన ఆశ వర్కర్లకు ప్రత్యేక పరీక్షలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రెనింగ్ లు పొంది అనేక జబ్బులు గుర్తించి ప్రభుత్వం అందజేసే మందులు పంపిణీ, గర్భిణీ స్త్రీలకు సలహాలు సూచనలు ఇవ్వడం, కరోనా కాలంలో కష్టపడి పనిచేసిన ఆశావర్కర్లకు 18 వేలు వేతనం వెంటనే మంజూరు చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు, జూన్ 4, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో కొల్లూరు గ్రామానికి చెందిన గాజుల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆదివారం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాజుల దశరథ, కొల్లూరు గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, అచ్చిన బిక్షపతి, కొంతం రాజు, గ్యాదపాక రవి, చంద్రయ్య, రాజు, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాటకొండ దంపతులు

త్రిపురారం,4జూన్, ప్రభాతవార్త:



చింతపల్లి మండల పరిధి మాల్‌లోని జయ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన చెల్లం నరసింహ కుమారుడు,కుమార్తె నూతన పటు వస్త్రాలంకరణ కార్యక్రమానికి కుర్మేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి, నరేంద్ర ప్రసాద్ దంపతులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వారి వెంట ఉప సర్పంచ్ పి.జంగయ్య, వార్డు సభ్యులు కె.రాములు, పి.అయోధ్య, పార్వతమ్మ,జంగయ్య, మాజీ సర్పంచ్ కె.బజారు,తదిరులు ఉన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి



హాలియా, ప్రభాతవార్త. జూన్ 4:

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసోసియేషన్ ఇంజనీర్ పురుషోత్తంరెడ్డి , జిల్లా రైస్ మిల్లరస్ల అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి సూచించారు. అదివారం నల్లగొండ జిల్లా ప్రాంతీయ కార్యాలయం వారు పర్యావరణ హిత జీవనశైలిపై హాలియాలోని వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేటు లిమిటెడ్‌లో



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మనం రోజు చేసే దిన చర్యల్లో చిన్న చిన్న సూచనలు పాటిస్తే పర్యావరణానికి ఇబ్బంది కలగకుండా తనవంతు నీటిని పొదుపు చేయడం, విద్యుత్ పిదుపు చేయడం, డ్యూట్ సంచుల వాడకం, ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేదించడం చేసి పర్యావరణాన్ని రక్షించే విధంగా కృషి చేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మిల్లు అవరణలో 300 మొక్కలను నాటారు. కార్యక్రమంలో హాలియా మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి బాలకృష్ణ, మార్కెట్ డైరెక్టర్లు చిట్టిపోలు వెంకటేశ్వర్లు, ముప్పారపు శేఖర్, డైరెక్టర్లు కుక్కడపు రమేష్, చిట్టిపోలు యశ్వంత్, మిల్లర్లు పాంపాటి యాదయ్య, కొత్త సుదర్శన్, నల్లబోతు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ శివారులోని అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవాలయం ఆవరణలో కార్య సిద్ధి వీర హనుమాన్ దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హిందు ధర్మ ప్రచార పరిషత్ వారు ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. జేష్ఠ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే సామూహిక వ్రతాలు సూర్యాపేటకు చెందిన అర్చకుడు శివరామ శర్మచే జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా యాదగిరి, గుండా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన స్నేహితురాలి కుటుంబానికి తోటి స్నేహితుల చేయూత

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం 1999-2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థిని కొల్లోజు మణెమ్మ అనారోగ్యంతో మరణించింది. ఆమెతో పదవ తరగతి కలిసి చదువుకున్న తోటి స్నేహితులు ఆదివారం సంతాపసభ ఏర్పాటు చేసి ఆమె కూతురు బాక్సికకు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఆమెతోపాటు చదువుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు స్నేహితులు రూ.40వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అప్పటి ఉపాధ్యాయులు మల్లం నరసయ్య, మురారిశెట్టి మల్లేశం, నాగం యాదిరెడ్డి, కోరే లక్ష్మణ్, శ్రీనాథ్, బివిఎల్ఎస్ చారి, శ్రీను, మల్లేష్, రాజు, విజయ్, కృష్ణ, కుమార్, సుధాకర్, వేంకట్, నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, సతీష్, లలిత, రాజేశ్వరి, శ్వేతా, సంగీత, సునీతా, ప్రశాంతి, సోమలక్ష్మి, దశమ్మ, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్‌లు పంపిణీ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఉప్పలపాడు గ్రామంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో ఆదివారం వారి చారిటబుల్ ట్రస్ట్ బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సరిత ముత్యం గౌడ్, ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు, బత్తిని ఉప్పలయ్య గౌడ్, సాయిరెడ్డి మల్లారెడ్డి, చిన్నం బీరప్ప, లోడి యాదగిరి, తీగల అశోక్, ఆకుల బిక్షపతి, రాకటి సోమయ్య, ఆకుల శ్రీనివాస్ గౌడ్, చిన్నం శ్రీనివాస్, లోడే బిక్షం, లోడే శ్రీకాంత్, పిల్లలమర్రి సోమచందర్, గంగపురం నారాయణ, చిన్నం మహేష్, జెట్ట మల్లేష్, మహిళలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# రేషన్ డీలర్ల సమ్మెబాట

జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త

రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జెఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చౌక ధరల దుకాణాలు బంద్ చేసి సమ్మె బాట పడుతున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షులు దండ అరుణ భద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లకు రూ.30,000 కనీస వేతనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని 17 రేషన్ దుకాణాల డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు రేషన్ దుకాణాలు తెరవబోమన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు మామిడి శ్రీనివాస్, బందెల భరత్, జనార్ధన్, కుంభం మల్లయ్య, ఏలే ఉమాదేవి, పరమేష్, శ్రీలత, అంజమ్మ, రవిందర్, చంద్రకళ, శ్రీనివాస్, నిర్మల, అశోక్, వెంకటేశ్వర్లు, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు నివాళులు

జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త



మండల పరిధిలోని కుంచమర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మహంకాళి జానయ్య ఆదివారం మృతి చెందారు. ఎంపిపి మన్నే రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ జానయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుంచమర్తి గ్రామశాఖ అధ్యక్షుడు దుబ్బాక ఎల్లంరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండలు, వార్డు సభ్యులు పానుగంటి జాని, మేడే వీరస్వామి, తవిటి భాగ్యమ్మ, గ్రామ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహంకాళి సురేందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ఆలేరు, జూన్ 4, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం ఆలేరు మున్సిపల్ పరిధిలో స్థానిక వివేకానంద ఆవరణం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ న్యాయకత్వం సబ్బండా వర్గాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొనియాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దేశం మొత్తం తెలంగాణ వైపే చూస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్ బేతి రాములు, నర్సింహులు, మాజీ సర్పంచ్ లు దాసి సంతోష్, చింతకింది మురళి, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ముద్దికొండ శ్రీకాంత్, పల్లె మహేస్, పత్తి వెంకటేష్, సుధాకర్, ఎస్‌కే మహమూద్, జింకల భరత్, తదితరులు పాల్గొన్నారు.

## గంగ, యలమంచమ్మ అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు

మోతె, జూన్ 4, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో యాదవుల కులదైవమైన గంగ, యలమంచమ్మ అమ్మవార్ల ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించేందుకు గత సంవత్సరం కమిటీలు ఏర్పాటు చేసుకొని ఐకమత్యంగా ఉండి కుల సంఘంలోని ప్రతి ఇంటికి విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణం చేపట్టారు. ప్రతిష్ఠ కార్యక్రమం ఐదు రోజుల పాటు ఈ వేడుకలు వైభవంగా జరగనున్నాయి. ఆదివారంతో మొదలై శుక్రవారంతో వేడుకలు ముగియనున్నాయి. అమ్మవార్ల ఊరేగింపు, జల బిందెలు, బోనాలు, గంపల కార్యక్రమాలు పండితులతో జరగనున్నాయి. అందులో భాగంగానే గ్రామంలో మొదటి రోజైన ఆదివారం అమ్మవార్ల విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం డీజేలు పాటలు, డప్పు చప్పుల్లు, బేరీల మోతలతో పుర వీధుల్లో తిరుగుతూ నృత్యాలు చేస్తూ ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని అమ్మవార్లకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘం పెద్దలు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఆలేరు, జూన్ 4, ప్రభాతవార్త:



రైతుల సమస్యలను పరిష్కరించి సంబురాలు జరుపుకోవాలని, రైతులకుక తీవ్ర అన్యాయం చేస్తూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట రైతు దినోత్సవాన్ని నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశానికే అన్నం పెట్టే రైతులను ప్రతి విషయంలో అన్యాయం చేస్తూ, మోసం చేస్తూ సంబరాలు జరుపుకోవడం ఎంతవరకు సమంజసమని, వెంటనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయాలి : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

నాగారం 04 (ప్రభాతవార్త)

రైతులు వరి సాగును వెదజల్లే పద్ధతిలో చేసి అధిక దిగుబడి పొందాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాగారం మండల కేంద్రంలో ఏరువాక కార్యక్రమాన్ని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తండ్రి రామచంద్రారెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డితో కలిసి తన వ్యవసాయ పొలంలో స్వయంగా విత్తనాలు వెదజల్లారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రైతులు వాతావరణ విపత్తులకు గురికాకుండా ఆకాల వర్షం పడకుండా ముందస్తుగా వ్యవసాయ సాగు పనులు మొదలు పెట్టాలని సూచించారు. వ్యవసాయంపై సమాజంలో ఉన్న అపోహలను నమ్మవద్దని ఏ సమయంలో విత్తనం వేసిన మొలకెత్తుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు తేలిచ్చ చెప్పారని అన్నారు. గతంలో వ్యవసాయం సాగు చేయాలంటే వర్షాలపై ఆధారపడే వాళ్లని నేడు తెలంగాణ ప్రభుత్వ హయాంలో అటువంటి బాధలు ఏమి లేవని అన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఎస్సారెస్పీ కాలువ ద్వారా గోదావరి జలాలను అందించి వ్యవసాయ సాగును పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. రైతు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుపై భారం పడకుండా చేస్తుందని అన్నారు. రైతులు వరితో పాటు అధిక ఆదాయానిచ్చే ఇతర పంటలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఐరిగేషన్ సిఈ రమేష్‌బాబు, డిఈ పిచ్చయ్య, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, కూరం వెంకన్న, దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, దేవరకొండ మురళి, రాములు, మల్లేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోనాల పండుగ

రాజాపేట (ప్రభాతవార్త)



రాజాపేట మండలం రఘునాథాపురం, సోమారం గ్రామాలలో సామూహిక బోనాలు, వనభక్షజనాలు కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. సోమారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన అనంతరం గ్రామదేవతలకు బోనాలు సమర్పించగా రఘునాథపురం, చిన్న గౌరాయపల్లి, సాదివెల్లి గ్రామాలకు చెందిన వారు కూడా దుర్గాదేవి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అన్ని కులాల వారు సామూహికంగా బోనాలు సమర్పించారు. శనివారం అర్ధరాత్రి వరకు డప్పు చప్పుళ్ళు, పోతరాజు విన్యాసాలతో గ్రామదేవతలను కొలుచుకుంటూ, పాటలు పాడుకుంటూ బోనంపై దీపము వెలిగించుకొని నైవేద్యంతో ఊరేగింపుగా వెళ్లారు. ఆదివారం సామూహిక వనభోజనం, బోనాలలోని ప్రత్యేక నైవేద్యంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పూర్తిస్థాయిలో పండుగ వాతావరణం నెలకొంది. బంధువుల, ఆప్తులు, స్నేహితులు, అన్ని పార్టీల నాయకులతో కలకలలాడింది. ఆలయాలను విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలు పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## ఈదురు గాలుల వర్షంతో నమిలాలో గుడిపై కూలిన వేప చెట్టు

రాజాపేట (ప్రభాతవార్త)



మండలంలోని నమిల గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా ఈదురు గాలుల వర్షం రావడంతో వేప చెట్టు కూలి కోయ మైసమ్మ ఆలయంపై పడడంతో మంటపంతో పాటు గుడి పూర్తిగా కూలిపోయింది. గాలుల తీవ్రత, వర్షం తగ్గుముఖం పట్టిన తర్వాత గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని చూసి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమయంలో గుడిలో, ఆవరణలో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. గుడి పూర్తిగా కూలిపోయినప్పటికి ఆలయంలోని అమ్మవారు విగ్రహం చెక్కుచెదరకుండా ఉంది.

# 26 ఏళ్ల తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముస్తాబాద్, (ప్రభాతవార్త)



ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. 26 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకొని వారికి విద్యా బోధనలు నేర్పిన గురువులతో కలిసి విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆయా వృత్తులలో స్థిర పడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను గుర్తు చేసుకుంటూ తమ వయస్సును మరిచి నృత్యాలు చేస్తూ ఆట లాడుతూ కోలాటం ఆడుతూ పాటలు పాడుతూ సంబురాలు చేసుకున్నారు. తాను చదువుకున్న పాఠశాలలో కలిసి తిరిగి పూర్వ అనుభవాలను స్మరించుకున్నారు. తమ కుటుంబ నేపథ్యాలను, కష్ట సుఖాలను ఒకరికొకరు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులతో ఆరోగ్యపరంగా ఇబ్బందులలో ఉన్న పేదరికంలో ఉన్న వారికి సహాయ, సహకారాలను అందించాలని, కష్ట సమయంలో ఆదుకోవాలని ఈ సందర్భంగా అంతా కలిసి తీర్మానించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో గౌరవం పొందినప్పుడే పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నత స్థితిగతులను తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తదుపరి విద్యార్థులంతా కలిసి గురువులను శాలువాలతో సన్మానించి, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అబ్రమేని దేవేందర్, కరెడ్ల యాదగిరి బాల్ నర్సు, రాజు, శంకర్, మహేష్, అమృత రావు, మంజుల, జ్యోతి తదితరులున్నారు.

## సుల్తానాబాద్ చెరువులో మహిళ మృతదేహం లభ్యం

సుల్తానాబాద్, (ప్రభాతవార్త)



చెరువులో మహిళ మృతదేహం బయటపడిన సంఘటన సుల్తానాబాద్‌లో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బంధువుల కథనం ప్రకారం మృతురాలు రేణుక (40) రజక కులానికి చెందినదిగా గుర్తించారు. రెండు నెలల క్రితం ఆమె భర్త చనిపోవడంతో ఆమె ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో మనస్తాపానికి గురై చెరువులో పడి చనిపోయినట్లు ఉందని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయేందర్ తెలిపారు.

## నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ...

పాలకుర్తి, (ప్రభాతవార్త)



నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పాలకుర్తి మండలంలోని బసంతనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. జడి ్ర స్కూల్‌లో 2000-01వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 23 సంవత్సరాల తరువాత ఒక్కచోటుకు చేరారు. జిల్లా నలుమూలలే కాకుండా సూదర ప్రాంతాల్లో స్థిర పడ్డ అలనాటి విద్యార్థినీ, విద్యార్థులు పిల్లా పాపలు, కుటుంబ సభ్యులతో కలిసి తాము చదువుకున్న పాఠశాలకు చేరుకున్నారు. తమ పిల్లలకు, కుటుంబ సభ్యులకు తాము చదువుకున్న తరగతి గదులను, ఆట పాటలు ఆడిన ప్రదేశాలను, ఉపాధ్యాయులచేత దెబ్బలు తిన్న జ్ఞాపకాలను, పాఠశాల క్రీడోత్సవాల్లో సాధించిన బహుమతుల జ్ఞాపకాలను తమ వారికి నెమరు వేసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన అప్పటి ఉపాధ్యాయులతో తమ అప్పటి గుర్తులను, జ్ఞాపకాలను పంచుకున్నారు. మార్కులు తక్కువ వచ్చినప్పుడు ఉపాధ్యాయులు మందలించి పెట్టిన వాతలను వారితో పంచుకున్నారు. కుటుంబ సభ్యులను బోధించిన ఉపాధ్యాయులకు పరిచయం చేశారు. అనంతరం తాము ఈ స్థితికి రావడానికి కారకులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. అనంతరం మరోసారి పాఠశాల ప్రాంగణమంతా కలియతిరుగుతూ పొద్దు పోయే వరకు ఆట పాటలతో సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రవీందర్, నర్సింగం, కుమారస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా కౌన్సెలర్ అమ్రేష్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, (ప్రభాతవార్త)



పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ కూడలి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దపల్లి మున్సిపల్ కౌన్సెలర్ అమ్రేష్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఈ సందర్భంగా మాజీ విజిలెన్స్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కౌన్సెల్ మెంబర్ కొంకటి లింగమూర్తి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆదేవిధంగా మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని అన్నారు. బర్త్ డే కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అప్పన్నపేట సింగల్ విండో మాజీ చైర్మన్ బూర్ల ధనుంజయ, కొంకటి శివ సాయి, కొంకటి నరేష్, సాతూరి రాజేశం, అగ్గిమల్ల కౌశిక్, కాంపల్లి రవి తదితరులున్నారు.

## అగ్ని ప్రమాదంలో 4లక్షలకు పైగా రైతులకు నష్టం

రామప్పపేట, జూన్4 (ప్రభాతవార్త)

మండలంలోని జనంపల్లి గ్రామంలో ఆదివారం వీచిన ఈదురుగాలులు తాకిడికి విద్యుత్ షార్ట్‌సర్యూట్ కావడంతో గ్రామానికి చెందిన పండుగ చినరాములు, గోపగోని శంకరయ్య, కైరంకొండ శ్రవణ్‌కుమార్‌లు అనే రైతులకు చెందిన వ్యవసాయ బావుల వద్ద బోరుమోటార్లు, కేబుల్ వైర్లు, స్టార్టర్లు, దాదాపు 300కట్టల గడ్డిమోపులు పూర్తిగా కాలిపోయి అగ్నికి ఆహుతైపోయాయి. ఈ ప్రమాదంలో ఈ ముగ్గురు రైతులకు 4లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు ఈ నష్టం పట్ల సంబంధిత అధికారులు పూర్తి వివారణ చేపట్టి వారిని ఆదుకోవాలని సర్పంచి రేఖ యాదయ్య, సి ంగిల్‌విండో డైరెక్టర్ నక్క యాదయ్య, పండుగ నరేష్, పండుగ నర్సింహా, ఆగు సత్యనారాయణ, కన్నెబోయిన రవీందర్‌లు ప్రభుత్వానికి తెలిపారు.

## దత్తయిపల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్


తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని దతాయిపల్లి గ్రామంలో ఎస్‌డిఎఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, వార్డు సభ్యులు గుంటి మల్లేష్ యాదవ్, పోతరాజు కృష్ణ, జెరిపోతుల చంద్రయ్య, గ్రామస్తులు గొప్ప చంద్రారెడ్డి, కొండం బాల్లయ్య, కొడారి పరమేష్ యాదవ్, పోతరాజు ఇస్తారి, ఆలేటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుని నూతన గృహప్రవేశంలో పాల్గొన్న తుర్కపల్లి సర్పంచ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య గృహ ప్రవేశంలో తుర్కపల్లి సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్ ఆదివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేనికుంట శ్రీ భవానిశంకర స్వామివారి ఆలయంలో శ్రీగాయత్రి మృత్యుంజయ హోమం

రాజాపేట ప్రభాతవార్త:




పౌర్ణమి సందర్భంగా రాజాపేట మండలం రేణికుంట గ్రామంలోని శ్రీ భవానిశంకర స్వామి ఆయలంలో పద్మ బ్రాహ్మణులు పెంట సత్యనారాయణ పంతులు, చెడిదీపు కృష్ణ పంతులు, ఆలయ అర్చకులు రేగొండ పాండురంగం పంతులు శ్రీగాయత్రి మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొద్దుల బాలస్వామి, ఆడెపు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## రాఘునాధపురం వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని రఘునాథపురం గ్రామంలో దుర్గమ్మ పండుగ వేడుకల్లో ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దీవేనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. విరితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో జరిగిన బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు ఆకుల సైదులు సోదరుని వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కసం వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, వెంకటేష్, రమేష్‌నాయక్, సురేష్ నాయక్, శివ నాయక్, మలేష్ నాయక్, శ్రీను, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగలో పాల్గొన్న బిజెపి నాయకుడు


తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని మల్కాపూర్ దుర్గమ్మ పండుగ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కసం వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, శ్రీను నరసింహానాయక్, జంపాల శ్రీను, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుమార్తెల సారీ ఫంక్షన్‌లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని రుస్తాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మారగోని రమాదేవి శ్రీరామూర్తి గౌడ్ కుమార్తెల సారి ఫంక్షన్‌కు రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి, మీడియా కో ఆర్డినేటర్ బోరెడ్డి ఆయోధ్యరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో కుక్కల స్వైర విహారం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::



స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం యాదగిరిగుట్ట బీసీ కాలనీలో కుక్కలు స్వైరవిహారం ఎక్కువైంది. ఆదివారం ఇద్దరు మహిళలపై కుక్క దాడి చేసిన సంఘటన నెలకొంది. పట్టణంలో కుక్కల బెడత ఎక్కువ అవుతుందని బయటకు వెళ్ళాలంటే పిల్లలు, వృద్ధులు కుక్కలతో భయపడుతున్నారని, ఇట్టి విషయంపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఒక కుక్క కాలనీలో ఇద్దరు మహిళలకు కండ ఊడేలా కరిచింది. బీసీ కాలనీలో పలువురు భయాందోళనకు గురువుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కుక్కల్ని అరికట్టాలని కోరుతున్నారు. అలాగే వాటిని పెంచుకున్న యాజమాన్యంని కూడా మందలించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి, కొనుగోలు పూర్తి చేయాలి

మోత్కూరు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల్లో మునిగతిన ప్రభుత్వం, మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కోసం నిరీక్షిస్తున్న రైతులను విస్మరిస్తుందని, ధాన్యం కొనుగోలులో వేగం పెంచి, వెంటనే కొనుగోళ్లు పూర్తి చెయ్యాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోళ్లు పూర్తి చెయ్యాలని, లేని పక్షంలో రైతులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని అన్నారు.

## మృతుడి కుటుంబానికి కర్నెజ్యోతి వీరేశం ఆర్థిక సహాయం

మోత్కూరు ప్రభాతవార్త:



మండలంలోని దాచారం గ్రామంలో ఆదివారం చనిపోయిన చిల్లర గంగయ్య కుటుంబంను కర్నె జ్యోతి వీరేశం పరామర్శించి రూ. 5వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగపండ్ల ధనమ్మ మలయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల లింగయ్య, వార్డు మెంబర్స్ బీమానబోయిన మల్లయ్య, జాల లింగయ్య, చిల్లర పర్వతాలు, ననుబోతు నరేందర్, భీమానబోయిన అవిలయ్య, మహేష్, చిల్లర సత్తయ్య, శంకరయ్య, మల్లయ్య, ముంత భిక్షమయ్య, మర్రి నర్సయ్య, మర్రి భిక్షమయ్య, ఆవుల భిక్షమయ్య, భయ్యం రవి, సూరారం అశోక్, తొగరు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామానికి చెందిన ఎండి.జరీనాకు రూ. 32వేల విలువగల సీయం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సహకారంతో మంజూరైంది. ఆ చెక్కును రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ కొండ ఆంజ నేయులు, రైతు సమితి సభ్యులు బద్దం మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొప్పరాతి రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు జవిడి తిరుపతిరెడ్డి, నాయకులు పురుకుటపు గంగారెడ్డి, పుండ్ర జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ వైద్యుడు డా.బెజ్జారపు శ్రీనివాస్ పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్లకు ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అత్యవసర సమయంలో ఉన్న వారికి సాయం అవుతుందనే ఉద్దేశ్యంతో 12 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు పలువురు మాట్లాడుతూ చిన్నతనం నుంచి సామాజిక బాధ్యతలో అనునిత్యం గడుపుతూ ఆధ్యాత్మిక చింతనతో పాటుగా మెట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన కంటి వైద్యలు అందించుకుంటూ, ప్రత్యేక సందర్భాల్లో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన గొప్ప సేవామూర్తి అని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడిగా సేవలందిస్తూ ఎంతో మంది అభిమానులను సంపాదించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, ఎస్సి సెల్ అధ్యక్షుడు దాసరి నరేష్, నాయకులు కంబ సురేష్, ఎర్దండి లక్ష్మన్, అబ్దుల్ హఫీజ్, శ్రీధర్, శివ, ప్రసాద్, అబిమానులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సురక్షాలో పాల్గొన్న ముత్తారం ఎస్ఐ, ప్రజాప్రతినిధులు

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంథని పోలీస్ స్టేషన్‌లో ఆదివారం జరిగిన సురక్షా కార్యక్రమంలో మంథని ఎస్ఐ బేతి రాములు పాల్గొన్నారు. ఆయనతోపాటు ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపిపి రవీందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, ఉప సర్పంచ్ తాత స్వప్నబాబు, రవి తదితరులున్నారు.

## జడ్పీ చైర్మన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రానికి చెందిన నల్లాల మహేందర్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటు ంబాన్ని ఆదివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధూ కర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచి ధైర్యం చెప్పారు.

# వికలాంగుడికి అండగా నిలిచిన ఎమ్మెల్సీ కవిత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఆపదలో ఉన్న వికలాంగులకు భారత జాగృతి అధ్య క్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిరంతరం అండగా నిలుస్తున్నారాని భారత జాగృతి యువజన విభాగం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ తెలిపారు. మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన మండ రమేష్(25)కు ప్రమాదంలో కాలు కోల్పోగా నాణ్యమైన కృత్రిమ కాలు అమర్చుకోనే విషయమై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులను తెలంగాణ జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ సాయం చేయమని కోరగా స ్పందించిన ఎమ్మెల్సీ కవిత వెంటనే సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1లక్ష 25వేలను ఎల్ఓసిని మంజూరు చేయించగా అట్టి ఎల్ఓసి పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు గణవేని మల్లేష్‌యాదవ్ స్థానిక నాయకులతో కలిసి ఆదివారం బాధితుడు మండ రమేష్‌కు అందజేశారు. ఈమేరకు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నామని ఆదుకోమని కోరిన వెంటనే ఎమ్మెల్సీ కవిత ఎప్పుడూ ముందుం టారాని తెలిపారు. ఎల్ఓసి మంజూరు చేసి అండగా నిలిచిన ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య, ఉపసర్పంచ్ మండ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ భూమరెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సురకంటి తిరుపతిరెడ్డి, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు సురకంటి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే సత్తా మోడీకే ఉంది

**- సమర్ధవంతమైన పాలనతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ప్రధాని**

**- బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రపంచ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే సత్తా మోడీకే ఉందని బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ అన్నారు. నరేంద్ర మోడి ప్రభుత్వం తొమ్మిదేళ్ళ పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకు గాను మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు జిల్లా కేంద్రంలోని అకేషన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమర్థ పాలన, పటిష్ట నాయకత్వం వల్లే భారత దేశం అభివృద్ధిలో పురోగమిస్తోందని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్ఫూర్తిగా ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంస్కరణలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని ఆయన చెప్పారు. 2014కు ముందు దేశంలో స్కాముల ప్రభుత్వం, అవినీతి పాలన చేసిందని, దీని వలన దేశం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురయ్యిందని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయని ఆనందం వ్యక్తం చేశారు. దీంతో ప్రపంచర ఆర్థిక వ్యవస్థను గాడి పెట్టె సత్తా కేవలం నరేంద్ర మోడీకే ఉందనే విషయాన్ని వివిధ దేశాలకు చెందిన ప్రధానులు పేర్కొనడం మోడీ ఘనతగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ తగిన గుణపాఠం చెబుతామని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించి అధికారంలోకి వస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు చాలా వేగంగా బిఆర్ఎస్ దూరం అవుతోందని అన్నారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయ్యిందని, డ్రగ్ మాఫియా రాష్ట్రాన్ని ఏలుతోందని, యువత చెడు మార్గంలో నడుస్తోందని, పరీక్షా పేపర్ల లీకేజీ, పోలీసు పోస్టుల భర్తీ చేయడంలో అలసత్వం, సైబర్ క్రైంలో దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, బిజెజి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, జిల్లా ఇన్‌చార్జి రావుల రామ్నాథ్, పార్లమెంటర్ ప్రభారి విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు గొట్టి ముక్కుల సురేష్, బెజ్జంకి దిలీప్, తంగెడ రాజేశ్వర్ రావు, దాడి సంతోష్, రాజం మహంత, బీమారపు సంపత్ ఎర్రోళ్ల శ్రీకాంత్, పొల్సాని సంపత్ రావు, శీలారపు మధు, ముంజ రాజేందర్, వేణు గౌడ్ తదితరులున్నారు.

# పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**- కమీషనరేట్ పరిధిలో కొత్తగా 167 ఫోర్ వీలర్స్, 386 టూ వీలర్స్ ఏర్పాటు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్షా దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మూడు నియోజక వర్గ కేంద్రాల్లోని పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్‌లను ఏర్పాటు చేసి, పోలీసు శాఖ చేసే వివిధ కార్యక్రమాలను అందించే సేవలను ప్రదర్శించారు. ఈ మేరకు పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌస్ ఆసాంతం ఆసక్తిగా పరిశీలించిన పని తీరును, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ హౌస్‌లో ఏర్పాటుచే చేసిన ఆయుధాలు, పాస్ పోర్టు వెరిఫికేషన్, ఫింగర్ ప్రింట్, సైబర్ క్రైమ్, షీ టీం, కమ్యూనికేషన్, ట్రాఫిక్ పోలీస్, బ్లూకాల్స్, మొదలు స్టాల్లో ఏర్పాటు చేసిన సామాగ్రి, ఆయుధాల పని తీరు, అందించే సేవలను ఈ సందర్భంగా డిసిపి వారికి వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పోలీసులకు ఆధునిక వాహనాలను సమకూరుస్తూ, పెట్రోలింగ్ వ్యవస్థను బలపరిచింది. రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోలీసులకు నూతనంగా 167 ఫోర్ వీలర్స్, 386 టూ వీలర్స్, 267 పెట్రోలింగ్ వాహనాలను ప్రభుత్వం సమకూర్చింది. జిల్లాలో 4310 సిసి కెమరాలను ఏర్పాటు చేసి నేరాల నియంత్రణ, మహిళల భద్రత కోసం షీ టీం బృందాలను ఏర్పాటు చేసి, జిల్లా పరిధిలో 942 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపి వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, ఎస్ఐ మహేందర్ యాదవ్, పోలీసు అధికారులు తదితరులున్నారు.

## పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పోస్టాఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి పోస్టల్ ఇన్స్‌పెక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. మెట్‌పల్లి మండల పోస్టాఫీస్‌లో ఉచిత ఆధార్ కార్డు అప్‌డేట్ ప్రక్రియను నేటి నుండి ప్రారంభించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటలో తెలిపారు. ఈమేరకు మాట్లాడుతూ కొత్తగా ఆధార్‌కార్డు తీసుకోవాలనుకునేవారు, ఆధార్ అప్‌డేట్ చేయదలిచిన ఎలాంటి రుసుము లేకుండా ప్రతిరోజు ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వేములకుర్తిలో ఘనంగా ఎస్పి బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో గానకోకిల, దివంగత ఎస్పి బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలను సినీ నిర్మాత అంకతి భరత్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నటులు రాధారపు ప్రభాకర్, ఆరె రమేష్, చంద్రారెడ్డి, యామాపూర్ సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షుడు గుమ్మల రమేష్, రాధారపు నితిన్, అన్నారపు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో విఫలమైన ప్రభుత్వం

## పూర్తి స్థాయిలో అమలుకు నోచని పథకాలు టిజెఎస్ రాష్ట్ర ప్లీనరీ ప్రొఫెసర్

సూర్యాపేట రూరల్, జూన్ 4 ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. ఆదివారం పట్టణంలోని అంతటి విజయ్ గార్డెన్స్‌లో నిర్వహించిన తెలంగాణ జన సమితి 3వ ప్లీనరీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు బంధు పథకంతో భూస్వాములకే ప్రయోజనం కలుగుతుందని, సన్న చిన్న కారు రైతులకు ఆశంచిన ప్రయోజనం కలగడం లేదన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు పథకం వర్తింపజేయాలన్నారు. దేశంలోనే అతి పెద్ద కుంభకోణం కాళేశ్వరం ప్రాజెక్టు అని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదని, దళిత బంధు పథకంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు లబ్దిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆరే ప్రకటించారంటే ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు. రైతులకు ఏకకాలంలో అమలు చేస్తామని రుణమాఫీ ఏమైందని, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాల మాఫీ అతీగతి లేదన్నారు. పదేళ్ల తరువాత ఇచ్చిన గ్రూప్ – 1, ఇతర పోటీ పరీక్షలను సైతం ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహించ లేని దుస్థితి నెలకొందన్నారు. పరీక్షా పేపర్లు లీక్ విషయంలో ముఖ్యమంత్రి నేటి వరకు ప్రకటన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కెసిఆర్‌ది భస్మాస్తుర హస్తమని, ఆ భస్మాసుర హస్తం ప్రజలపై పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. పైసలతో గెలిచిన వారెవరూ ప్రజలకు న్యాయం చేయరని, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, ప్రజలతో మమేకమై వారికి అందుబాటులో ఉండే దివంగత ధర్మభిక్షం, గుమ్మడి నర్సయ్య వంటి నాయకులు మనకు ఆదర్శప్రాయులన్నారు. రాష్ట్రంలో బొగ్గు గని కార్మికులు గతంలో 60 వేల మంది ఉండగా ప్రస్తుతం 42 వేల మందికి తగ్గిపోయారన్నారు. టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మార్జున్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు అధికారులు, పోలీసులను అడ్డం పెట్టుకుని టిజెఎస్ ప్లీనరీ జరగకుండా అడుగడుగునా ఆంక్షలు విధిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర ్భంగా కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంబటి శ్రీనివాస్, బంధన్‌నాయక్, మోహన్‌రెడ్డి, శ్రీధర్, రవి, మధు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్‌శాఖలో చేపట్టిన సంస్కరణలు మార్పులు గమనించాలి



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ శాఖలో చేపట్టిన సంస్కరణలు మార్పులు గమనించాలని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి సురక్ష దినోత్సవ ర్యాలీని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్పి అపూర్వరావు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ఎస్పి ఆఫీస్ నుండి హైద్రాబాద్ రోడ్డు గుండా సాగి తిరిగి క్లాక్ టవర్ సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ మనందరికీ స్వేచ్ఛనిచ్చింది తెలంగాణ రాష్ట్రం సిద్ధించినంకనే అని అన్నారు. 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలో తెలంగాణ అడుగిడుతున్న శుభ సందర్భంగా అన్ని శాఖలు సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేసేలా సిఎం కేసిఆర్ ఈ దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాగానే మొట్టమొదటిగా పోలీస్ శాఖపై ప్రత్యేక దృష్టి సారించి బలోపేతం చేసే శాంతి భద్రతలను అదుపు చేశారని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ సేవలు గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు సమస్యలపై ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. పోలీసు సంక్షేమానికి ఏ అవసరమైన అయినా ఉపయోగించుకోవడానికి నా సొంత నిధుల నుండి రూ. 50లక్షలు నిధులు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. గంజాయిని అరికట్టడంలో మన జిల్లా పోలీస్‌లు ప్రత్యేక కృషి చేశారని ఆయన అన్నారు. మన జిల్లా పోలీసులు బాధ్యతలు చక్కగా నిర్వహిస్తున్నందున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక శాంతిభద్రతలను ప్రాముఖ్యతనిచ్చినందునే పరిశ్రమలు, ఐటి కంపెనీలు, మొదలగునవి రాష్ట్రానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను 21రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఆ ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం జరుపుకుంటున్నామని పోలీస్‌శాఖ సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేయడం పోలీస్ సేవలను ఏ విధంగా ప్రజలకు చేరువ చేసింది ఈ ప్రభుత్వం అన్నది కండ్లకు కట్టినట్లు నేడు పోలీస్ శాఖ చూపించిందని ఆయన అన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాంతిభద్రతలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్ కేటాయిస్తున్నారని ఆమె అన్నారు. మన నల్లగొండ జిల్లాకు 40 పెట్రోలింగ్ వాహనాలు, 100పైగా పెట్రోలింగ్ బైకులు, కంప్యూటర్లు, ట్యాబ్‌లు, కమ్యూనికేషన్ ఎక్విప్మెంట్ మొదలగునవి కేటాయించడం వల్లనే డైల్ 100కాల్ రాగానే ఏడు నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. తెలంగాణ స్టేట్ పోలీస్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ద్వారా 775 లాండ్ అర్డర్ పోలీస్ స్టేషన్లు ఉంటే అన్నింటిని కమాండ్ కంట్రోల్ పరిధిలోనే పనిచేస్తున్నాయన్నారు. నల్లగొండ జిల్లా దాదాపు 7వేల సీసీ కెమెరాలు ఉన్నట్లు ఆమె తెలిపారు. షీ టీమ్స్, భరోసా సెంటర్ల ద్వారా మహిళలకు అనేక రక్షణ సౌకర్యాలు కల్పింస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఓపన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, పోలీస్ రక్షణ కవచాలు, బాంబుస్క్వాడ్ పనిచేసే విధానము, షీ టీమ్స్, భరోసా, చిన్నపిల్లల సంరక్షణ చట్టాలు, ట్రాఫిక్ విభాగము, మొదలగు స్టాల్స్‌ను ప్రారంభించి పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆర్. మల్లిఖార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 4 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని త రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కబేళాకు తరలిస్తున్న గోవుల పట్టివేత

చింతపల్లి,4జూన్, ప్రభాతవార్త:



చింతపల్లి మండల బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు అక్రమంగా కబేళాకు తరలిస్తున్న గోవుల వాహనాన్ని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఫిర్యాదు చేశారు. కొండమల్లేపల్లి సంతనుండి హైద్రాబాద్‌కు మూడు వాహనాలలో రెండు ఆవులను , 14కోడె దూడలను ఒకదానిపై ఒకటివేసి హింసిస్తూ కబేళాకు తరలిస్తుండగా వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి,ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు పశువులను, వాహనాన్ని స్వాధీనం చేసుకుని గోవులను గోవులను చింతపల్లి సాయికృష్ణ గోకులం గోశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్, కన్వీనర్ సోమరాజు ప్రదీప్‌కుమార్, అభినవ్, శివర్ల రమేష్, వనం మధు, పిల్లి వెంకన్న, మోర వెంకటరమణ, కుకడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, గొడుగు శ్రీను, బొడ్డు మహేష్, హిందూ నాయకులు పిల్లి వెంకన్న, ఉప్పల యాదయ్య, జక్కు రమేష్, కొప్పుల మహేష్; తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలుల బీభత్సం, కూలిన విద్యుత్ స్తంభాలు



రాజాపేట ప్రభాతవార్త:

మండలంలో బుధవారం సాయంత్రం ఆకస్మికంగా ఈదురుగాలుల వర్షం కురవడంతో పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. వెంకటాపురం గ్రామ సమీపంలో నాలుగు విద్యుత్ స్తంభాలు నేలకొరగగా పలుచోట్ల విద్యుత్ సరఫరాఅ నిలిచిపోయింది. విద్యుత్ అధికారులు పరిస్తితులను పరిశీలించి పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నారు.